శ్రీమతేరామానుజాయనమః

ఆణ్డాళ్ తిరువడలగళేశరణమ్

తిరుప్పావై

(ప్రతిపదటీకాతాత్పర్యసహితము)

పరిష్కర్త

శ్రీమదద్దంకి తిరుమల లక్ష్మీనృసింహకుమార విద్వత్కల్యాణ
శ్రీనివాస తాతాచార్య స్వామి

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2015

TIRUPPAVAI

(PRATI PADA TEEKA THATHPARYA SAHITAM)

Edited
by
Srinivasa Thathacharya Swami

T.T.D. Religious Publications Series No.1195
© All Rights Reserved

First Edition : 2015

Copies : 2000

Published by :
Dr. D. Sambasiva Rao I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

D.T.P:
Office of the Editor-in-Chief
T.T.D., Tirupati.

Printed at :
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507

ముందుమాట

విశిష్టాద్వైత సంప్రదాయాన్ని విస్తృతవిస్తృతంగా వ్యాప్తిలోనికి తెచ్చినవారు ఆచార్య త్రయం. శ్రీనాథముని, యామునాచార్యులు, రామానుజాచార్యులు ఈ ముగ్గుర్నీ ఆచార్యత్రయం అంటారు. ఈ ఆచార్య త్రయం కూడా ఆళ్వారులు వల్ల ప్రభావితులైనారంటారు. ఆళ్వారులు అంటే సత్యాన్ని ఆనందాన్ని లోతుగా తరచి చూచినవాళ్లు. విష్ణు భక్తి పారమ్యాన్ని పొందినవారు, తమిళంలో దివ్యప్రబంధాలను రచించిన వారు ఆళ్వారులు. నాలాయిర దివ్యప్రబంధ పాశురాలను ద్రావిడవేదం అని పిలుస్తారు. ఆళ్వారులు పన్నెండు గురు. పన్నిద్దరాళ్వారులు అని అభియుక్తి.

ఈ ఆళ్వారుల్లో ఒక్క స్త్రీమూర్తి ఉన్నారు. ఆమెను శ్రీ అనీ, ఆండాళు అని పిలుస్తారు. ఈ ఆండాళే గోదాదేవిగా ప్రసిద్ధి చెందింది. పెరియాళ్వారుగా కీర్తింపబడుతున్న విష్ణుచిత్తుని తులసివనంలో శిశువుగా లభించి, ఆ విష్ణు చిత్తుని పోషణలో పెరిగిందీ గోదాదేవి.

ఈ గోదాదేవి లక్ష్మీదేవి అంశ.

ఈమె పెరుగుతూ శ్రీరంగనాథుని పట్ల భక్తిని పెంచుకోంది. శ్రీరంగనాథునే నాథుడుగా భావించింది, ధనుర్మాసంలో గోదాదేవి తన ఈటు అమ్మాయిలతో కోవెలకు వెళ్తుంది. దినాని కొక పాశురం చొప్పున గానం చేసింది. అవి ముప్పై పాశురాలు అయ్యాయి. ఆ పాశురాలు

'తిరుప్పావై'గా నిలిచాయి. తిరు అనేది మంగళవాచకం. పావై అంటే వ్రతం అని అర్థం. ఈ వ్రతం మార్గ శీర్ష వ్రతంగా, ధనుర్మాసవ్రతంగా, కాత్యాయని వ్రతంగా ప్రసిద్ధి చెందింది.

శ్రీ మదద్దంకి తిరుమల లక్ష్మీనృసింహకుమార విద్వత్కల్యాణ శ్రీనివాస తాతాచార్య స్వామివారు పరిష్కరణ చేశారు. తమిళభాషలో ఉన్న తిరుప్పావై మూలాన్ని తెలుగులో అందుబాటులో ఉండేటట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ పుస్తకాన్ని ముద్రించారు. పాఠకులాదరించగలరు.

సదా శ్రీవారి సేవలో....



కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

శ్రీమతేరామానుజాయనమః

తిరుప్పావై

తనియలు ప్రతిపదటీకాతాత్పర్యసహితము

నమ్బెరుమాళానతిచ్చినతనియ

శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్ ।
యతీన్ద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్ ॥ 1

టీ. శ్రీశైలేశ = 1 శ్రీశైలేశార్యులయొక్క, దయా= కృపకు, పాత్రమ్= పాత్రులును, ధీ=జ్ఞానము, భక్తి= ఈశ్వరునియందనురాగము, ఆది= మొదలైన, గుణ= గుణములకు, అర్ణవమ్= సముద్రమైనవారును, యతీన్ద్ర= యతిరాజులయందు, ప్రవణమ్= ప్రీతిగలిగినవారునైన, రమ్యజామాతరం మునిమ్= 2 మణవాళమామునులును, వన్దే= సేవించెద.

---

1. శ్రీశైలేశార్యులు–వీరు శ్రీమణవాళమామునులకాచార్యులు. వీరికి తిరుమలై యాళ్వారులు, తిరువాయ్మొళిప్పిళ్ల, అని తిరునామములు గలవు.

2. శ్రీమణవాళమామునులకు, పెరియజియ్యరు, రమ్యజామాతృమునీంద్రులు, యతీన్ద్రప్రవణులు, అళగియమణవాళ జియ్యరు, కాన్తోపయంత్రులు, వరవరముని, వరయోగి, రామానుజన్ పొన్నడి, అని తిరునామములుగలవు.

శ్రీరంగములో శ్రీగరుడమంటపమున శ్రీరంగనాథుని కెదుట శ్రీమణవాళ మామునులు శ్రీభగవద్విషయము కాలక్షేపము సాయించడము శ్రీరంగ నాథుఁడువిని

తా. శ్రీశైలేశార్యులు యొక్క దయకు పాత్రులయిన, జ్ఞానభక్త్యాది గుణములకు సముద్రులయిన, యతిరాజులయందు ప్రీతి గలిగిన, మణవాళమామునులను సేవించెద.

ఎమ్బెరుమానా రానతిచ్చిన తనియ.

లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్ ।
అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్ ॥

టీ. లక్ష్మీ= శ్రీమహాలక్ష్మికి, నాథ= నాయకుని, సమారమ్భామ్= ఆరంభమునందుగలిగిన, నాథ= శ్రీమన్నాథమునులు, యామున= శ్రీయాళవందారులును, మధ్యమామ్= మధ్యమము నందు గలిగిన, అస్మత్= నాయొక్క, ఆచార్య= గురుని, పర్యన్తామ్= అంతము నందు గలిగిన, గురుపరంపరామ్= ఆచార్యపఙ్క్తిని, వన్దే= సేవించెద.

తా. శ్రీలక్ష్మీనాథుఁడైన శ్రీమన్నారాయణుని ఆదియందును, శ్రీమన్నాథమునులును శ్రీయాళవందారులును మధ్యమము నందును, స్వాచార్యుని అంతము నందును గలిగిన గురుపరంపరపఙ్క్తిని సేవించెద.

కూరత్తాళ్వా రానతిచ్చిన తనియ

యోనిత్యమచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయమేనే ।
అస్మద్గురో ర్భగవ తోస్య దయైకసిన్ధో
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే. 2

ఆనందభరితుఁడైరంగనాథాచార్యులని పేరుగలిగిన నొక యర్చకబాలునిపై ఆవేశముఖేన పై తనియను పఠించినందున నమ్బెరుమా ళానతిచ్చిన తనియ యని చెప్పఁబడునది.

టీ. యః= ఎవరు (ఏ భాష్యకారులు), నిత్యమ్= నిరంతరము, అచ్యుత= నాశరహితుఁడగు శ్రియఃపతియొక్క, పదామ్బుజ= పాదపద్మములయొక్క, యుగ్మ= ద్వయమను, రుక్మ= సువర్ణమునందు, వ్యామోహతః= విశేష ప్రేమను బొందినవారగుచు, తత్= ఆ భగవచ్చరణద్వయమునకు, ఇతరాణి= వ్యతిరిక్తవిషయములను, తృణాయ= తృణసమానముగా, మేనే= తలంచిరో, అస్మత్= నాయొక్క, గురోః= ఆచార్యులయిన, భగవతః= పూజ్యులయిన, దయైకసిందోః= కారుణ్యరత్నాకరులయిన, అస్య= ఈ, రామానుజస్య= రామానుజాచార్యులయొక్క, చరణౌ= తిరువడులగళను, శరణమ్= ఉపాయముగా, ప్రపద్యే= ఆశ్రయించెద.

తా. ఎల్లప్పుడు శ్రియఃపతియొక్క పాదపద్మములందు విశేష ప్రావణ్యులగుచు, ఆ భగవచ్చరణద్వయము దప్ప నితరవిషయములను తృణసమానముగాఁ దలంచిరో, అట్టి నాయొక్క ఆచార్యులును పూజ్యులును కృపాసముద్రులు నయిన ఆ రామానుజాచార్యులయొక్క తిరువడులగళను రక్షకముగా నాశ్రయించెద.

శ్రీయాళవన్దా రానతిచ్చిన తనియ.

మాతాపితాయువతయ స్తనయావిభూతి
సర్వం య దేవనియమేనమదన్వయానామ్ ।
ఆద్యస్యనఃకులపతే ర్వకుళాభిరామమ్
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥ 3

టీ. మాతా= తల్లి, పితా= తండ్రులు, యువతయః= యౌవనస్త్రీలు, తనయాః= పుత్రులు, విభూతిః= ఐశ్వర్యము, సర్వమ్= సమస్తమును, మత్= నాయొక్క, అన్వయానామ్= వంశమందుఁబుట్టిన వారికి, నియమేన= నేమముచే,

యదేవ= ఏ యాళ్వారులయొక్క తిరువడులగళే, (భవతి–అగుచున్నవో), ఆద్యస్య= మొదటివారైన, నః= మాయొక్క, కులపతేః= ప్రపన్నజనకూటస్థులైన శఠకోపులయొక్క, వకుళా= పొగడపుష్పముచే, అభిరామమ్= మనోహరమైన, శ్రీమత్= కాంతియుక్తమయిన, తత్= ఆ, అఙ్ఘ్రియుగళమ్= పాదద్వయమును, మూర్ధ్నా= శిరసులచేత, ప్రణమామి= సేవించెద.

తా. జననీజనకులును, యౌవనస్త్రీలును, పుత్రులును, ఐశ్వర్యంబులున్నియును, మద్వంశజులకు నియమముచే నేయాళ్వారులు యొక్క అఙ్ఘ్రిద్వయమగుచున్నవో, ఆ మొదటివారైన మా యొక్క ప్రపన్నజనకూటస్థులయిన పొగడపుష్పములచే మనోహరంబగు కాంతియుక్తమయిన యాశఠగోపుల యొక్క పాదద్వయమును శిరముచేత సేవించెద.

శ్రీపరాశరభట్ట రానతిచ్చిన తనియ.

భూతం సరస్యమహ దాహ్వయ భట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖరయోగివాహాన్ ।
భక్తాఙ్ఘ్రిరేణుపరకాలియతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోస్మి నిత్యమ్ ॥

టీ. భూతమ్= పూదత్తాళ్వారులును, 1 సరస్య= పొయిగయాళ్వారులును, 2 మహదాహ్వయ= పేయాళ్వారులును, భట్టనాథ= బ్రాహ్మణోత్తములైన

1. పొయిగయను సరసులనం దవతరించినవారు.
2. భగవద్భక్తిచే ప్రసిద్ధిc జెందినవారు.
3. సారమైనభక్తి గలిగినవారు.

పెరియాళ్వారులును, 3 శ్రీభక్తిసార= తిరుమఴిశైయాళ్వారులును, కులశేఖర= కులశేఖరాళ్వారులును, 4యోగివాహాన్= తిరుప్పాణాళ్వారులును, 5భక్తాఙ్ఘ్రిరేణు= తొణ్డరడిప్పొడియాళ్వారులును, [6]పరకాల= తిరుమంగైయాళ్వారులును, యతీన్ద్రమిశ్రాన్= పూజ్యులగు యతిరాజులును, శ్రీమత్= కైంకర్యయుక్తులయిన, పరాంకుశమునిమ్= 7నమ్మాళ్వారులును, నిత్యమ్= నిరంతరము, ప్రణతః= సేవించినవాcడను, అస్మి= అగుచున్నాcడను.

తా. పూదత్తాళ్వారులును, పొయిగయాళ్వారులును, పేయాళ్వారులును, పెరియాళ్వారులును, తిరుమఴిశైయాళ్వారులును, కులశేఖరాళ్వారులును, తిరుప్పాణాళ్వారులును, తొణ్డరడిప్పొడియాళ్వారులును, తిరుమంగైయాళ్వారులును, పూజ్యులగు యతిరాజులును, కైంకర్యయుక్తులయిన నమ్మాళ్వారులును, నిరంతరము సేవించినవాcడ నగుచున్నాcడను.

4. శ్రీరంగనాథుని ఆజ్ఞవల్ల శ్రీలోకసారంగమహాములులచే భుజముపై వేంచేపుచేసికొని తమ సన్నిధానమునకు వచ్చినందుపై యోగివాహనులని తిరునామము గలిగెను.
5. భాగవతులపాదధూళి యని భావముగలవారు.
6. ఇతరమతములకు యమునివలె నుండువారు.
7. ఇతరమతములనెడు యేనుగులకు అంకుశమువంటివారు.

తిరుప్పావై తనియనులు

నీళాతుఙ్గస్తనగిరితటీ సుప్త ముద్బోధ్య కృష్ణమ్
పారార్థ్యం స్వం శ్రుతిశతశిర స్సిద్ధమధ్యాపయన్తీ,
స్వోచ్ఛిష్టాయాం స్రజినిగళితం యా బలాత్కృత్యభుఙ్క్తే
గోదా తస్యై నమ ఇద మిదం భూయ ఏవాస్తు భూయః.

టీ. నీళా= నప్పిన్నై పిరాట్టియొక్క, తుఙ్గ= ఉన్నతములైన, స్తన= స్తనములనెడు, గిరి= పర్వతముల యొక్క, తటీ= ప్రదేశమందు, సుప్తమ్= నిద్రపోవుచున్న, కృష్ణమ్= కృష్ణుని, ఉద్బోధ్య= లేపి, స్వం= స్వకీయమైన, శ్రుతిశత= వేదసహస్రముల యొక్క, శిరః= శిరస్సులయందు, సిద్ధం= సిద్ధమైయుండెడు, పారార్థ్యం= పారతంత్ర్యమును, అధ్యాపయన్తీ= అధ్యాపనము చేయించినయామెయై, స్వ=తన చేతను, ఉచ్ఛిష్టాయాం= ముడిచివిడిచిన, స్రజి= పుష్పమాలిక యందు, నిగళితం= కట్టఁబడిన కృష్ణుని, బలాత్కృత్య= బలాత్కరించి, యా గోదా= ఏ ఆండాళు, భుఙ్క్తే= అనుభవించెనో, తస్యై= ఆ యాండాళుకొఱకు, ఇదమిదం= ఈ ఈ, నమః= నమస్కారము, అస్తు= అగుగాక, భూయ ఏవ= మఱియు, అస్తు= అగుగాక, భూయః= వెండియు, అస్తు= అగుగాక.

అన్న వయల్ పుదువై యాణ్డాళరఙ్గర్కు
పన్ను తిరుప్పావై పల్ పదియమ్–ఇన్నిశైయాల్
పాడిక్కొడుత్తాళ్ నఱ్పామాలైపూమాలై
శూడిక్కొడుత్తాళైచ్చొల్.

టీ. అన్నమ్= హంసపక్షులతోఁగూడుకొన్న, వయల్= వరిమళ్లుగల, పుదువై= శ్రీవిల్లిపుత్తూరియందుండెడు, ఆండాళ్= ఆండాళు, అరఙ్గర్కు= నంబెరుమాళ్లకు, పన్ను= అనుసంధానరూపమైన, తిరుప్పావై= తిరుప్పావైయను ప్రబంధమును, పల్= ముప్పదియను లెక్కతోచేరిన, పదియమ్= పాశురములను, ఇన్= భోగ్యమైన, ఇశైయాల్= గానము చేతను, నల్= మంచిదైన, పామాలై= పాటరూపమైన మాలను, పాడి= తాననుసంధించి, కొడుత్తాళ్= ప్రసాదించిన యామెయు, పూమాలై= పుష్పమాలికను, శూడి= తానుధరించుకొని, కొడుత్తాళై= ప్రసాదించినామెయును నగు ఆండాళును, శొల్= అనుసంధింపుము.

శూడిక్కొడుత్త శుడర్క్కొడియే తొల్పావై
పాడియరుళవల్ల పల్ వళై యాయ్–నాడి "నీ
వేఙ్గడవఱ్కెన్నై విది" ఎన్నవిమ్మాఱ్ఱమ్
నాఙ్గడవావణ్ణమేనల్గు.

టీ. శూడి= పుష్పములనలంకరించుకొని, కొడుత్త= వెరుమాళ్లకొసఁగిన, శుడర్= తేజస్సుతోఁగూడియున్న, కొడియే= బంగారపుతీఁగెవలె నొప్పుచున్న యాండాళే, తొల్= అనాదియైన, పావై= తిరుప్పావు అను ప్రబంధమును, పాడి= గానరూపముగా ననుసంధించి, అరుళ= కృపచేయ, వల్ల= సమర్థురాలై, పల్= అనేకచిత్రసంయుక్తమైన, వళైయాయ్= కంకణములు గలిగిన ఓయమ్మా, నీ= దేవరవారు, నాడి= ఉద్దేశించి, వేఙ్గడవర్కు= తిరువేంగడముడైయానుకొఱకు, ఎన్నై=నన్ను, విదియెన్న= విధించుమనిన, ఇమ్మాఱ్ఱమ్= ఈ వార్తను, నామ్= అస్మదాదులు, కెడవా= త్రోయకుండెడి, వణ్ణమే= ప్రకారమునే, నల్గు= ప్రసాదింపుము.

ఆణ్డాళ్ తిరువడిగళే శరణమ్.

ఆణ్డాళ్ తిరునక్షత్ర తనియనులు.

కర్కటే పూర్వఫల్గుణ్యాం తులసీకాననోద్భవామ్
పాణ్డ్యే విశ్వంభరాం గోదాం వన్దే శ్రీరంగనాయకీమ్.

అవతారిక

తిరుప్పావైయనే ఈ ప్రబంధమును కృపచే సాయించిన ఆణ్డాళ్ వైభవము యెట్టిదన్నను. “పాఱ్వణ్ణ మడమంగై” యను భూపిరాట్టి, పెరియాళ్వారుకు పుత్రియై లోకమును ఉజ్జీవింపచేయ తిరువుళ్లమై శ్రీవిల్లిపుత్తూరిలో కలియుగము పుట్టిన 98వ, నళవర్షం ఆషాఢశు శుద్ధచవితి మంగళవారం పుబ్బా నక్షత్రమున తులసీకాననమందు నవతరించగా శ్రీభట్టనాథులు చూచి అత్యాశ్చర్యముతో నానందించి యెత్తుకొని కోదై యనే తిరునామముంచి “తిరుమగళ్ పోల్ వళర్తేన్” అన్నట్టులు పెంచుచురాగా, కోదై యును, పెరియాళ్వారులు వటపత్రశాయికి సమర్పించుటకుగాను కట్టిపెట్టిన తిరుమాలను ప్రతిదినమున్ను తాను ధరించుకొని“కణ్ణాడికాణుమ్” అన్నట్లు అద్దమునందు తన సౌందర్యము చూచుకొని మరల మునుపటివలెనే ఆ తిరుమాలను జెండుగా గట్టి తిరుపకుడయందు పెట్టివేయుచుండగా! ఈ కృత్యమును ఒకనాడు ఆళ్వారులు చూచి కోపించి నాటిదినము పెరుమాళ్లకు మాలను సమర్పించకుండగా, వటపత్రశాయిన్ని రాత్రి స్వప్నమందు నేడు తిరుమాలను సమర్పించని కారణమేమని యడుగగా భట్టనాథులు తమకొమార్తె కృత్యమును విన్నపము చేసిరి. పెరుమాళ్లున్ను ఆమె ధరించుకొని

యిచ్చినవే మాకు మిక్కిలి ప్రియముగాన యికను అటుల నామె ధరించుకొని యిచ్చినవే తీసుకరమ్మని నియమింపగా పెరియాళ్వారున్ను నన్ను యేలుకొన్నామెయని విశేషప్రతిపత్తిచేసి నాడు మొదలుకొని ఆండాళు ధరించుకొని యిచ్చిన మాలనే సమర్పించుచుండెను. కాబట్టి ఈమెకు కోదై యనిన్ని చూడికొడుత్తనాచ్చియా రనిన్ని, ఆండాళనిన్ని తిరునామములు ప్రసిద్ధమాయెను.

ఏవంభూతయైన ఆణ్డాళ్ సహజసిద్ధజ్ఞానము గలదగుటవలన యెంబెరుమానున్ను చేతనవిషయములో అభిముఖుడయ్యేటట్లు స్వోపదేశముగా తిరుప్పావను పాడి భగవద్గుణ విశుద్ధుల పాడే పాటను అనుకరించి, నాచ్చియార్ తిరుమొళ్గిని కృపచేసి సౌందర్యముగల రంగనాథునియందే పర్యవసించిన ఆశగలదై పదునాలుగు తిరునక్షత్రములు వేంచేసియుండి రంగనాథుడు కృపతో పిలిపించగా వారి యెదురుగా పోయి సమస్తజనులు చూచుచుండగా, విదిలించికట్టిన పట్టువస్త్రమున్ను, హస్తమందు ధరించిన రక్తోత్పలపుష్పమున్ను, ఫాలాటమందు కస్తూరితిలకమున్ను ప్రకాశింప, కాళ్ల గజ్జెలు శబ్దింప సుందరమైన గాజులు గలగల యన హంసగతితో లోపల ప్రవేశించి, నాగపర్యంకమును త్రొక్కి యెక్కి రంగేశ్వరుడగు పెరుమాళ్లను చేరి వాని తిరువడిగళలో అంతర్భావించిరి.

మంగళాశాసనము చేసిన దివ్యతిరుపతులు

1. తిరువరఙ్గమ్ పెరియకోయిల్.
2. తిరుక్కణ్ణపురమ్.
3. తిరుమాలిరుఞ్జోలై.

4. శ్రీవిల్లిపుత్తూర్.
5. తిరువేజ్గడమ్ (తిరుపతి).
6. తిరువడమదురై.
7. తిరుద్వారకై.
8. తిరువాయ్ప్పాడి.
9. తిరుప్పాఱ్కడల్.



శ్రీమతేరామానుజాయనమః.

తిరుప్పావై

ప్రతిపదటీకాతాత్పర్యసహితము.

అవ. మొదటిపాశురము. ఈ నోమునకు కాలము అనుకూలించి వచ్చినదిగదాయని కాలమును గొనియాడుచున్నారు.

మార్గఴిత్తిజ్గళ్ మదినిఱైన్ద నన్నాళాల్
నీరాడప్పోదువీర్ పోదుమినో నేరిఴైయీర్ !
శీర్ మల్గుమాయ్ప్పాడి చ్చెల్వచ్చిఱుమీర్ గాళ్ !
కూర్ వేల్ కొడున్దొఴిలన్ నన్దగోపన్ కుమరన్
ఏరార్న్ద కణ్ణి యశోదై యిళఞ్జిజ్గమ్
కార్ మేని చ్చెజ్గణ్కదిర్ మదియమ్బోల్ ముకత్తాన్
నారాయణనే నమక్కే పఱైతరువాన్
పారోర్ పుగఴ ప్పడిన్దేలో రెమ్బావాయ్. 1

టీ. మార్గఴి= మార్గశిరమను, తిజ్గళ్= మాసమునందు, మది= చంద్రునిచేత, నిఱైన్ద= పూర్ణమైన, నన్నాళాల్ (నల్‌నాళాల్)= మంచిదినమునందు, నీరాడ= తీర్థమాడుటకు, పోదువీర్= వచ్చెడువారు, పోదుమినో= రండు, నేర్= విలక్షణమైన, ఇఴైయీర్= ఆభరణములు గలవారలై, శీర్= ఐశ్వర్యముచేత, మల్గుమ్= సమృద్ధమైన, ఆయ్ప్పాడి= గోకులమందు, శెల్వ= సంపత్తుగల, శిఱుమీర్గాళ్= బాలికలారా, కూర్= పదునైన, వేల్= వేలాయుధముతో, కొడుమ్= క్రూరమైన, తొఴిలన్=

వ్యాపారముచేయు, నన్దగోపన్= శ్రీనన్దగోపాలునియొక్క, కుమరన్= కుమారుఁడైనవాఁడును, ఏర్= సౌందర్యముచేత, ఆర్న్ద= పూర్ణమైన, కణ్ణి= నేత్రములుగల, యశోదై= యశోదపిరాట్టికి, ఇళఞ్జిఙ్గమ్= బాలసింహమైనవాఁడును, కార్= మేఘమువంటి, మేని= తిరుమేనును, శెఙ్గణ్= ఎఱ్ఱ (తామరలవంటి) నేత్రములు, కదిర్= సూర్యునితోడను, మదియమ్= చంద్రునితోడను, పోల్= సమానమైన, ముకత్తాన్= తిరుముఖమండలమును గలవాఁడునునగు, నారాయణనే= సర్వస్వామియైన శ్రీకృష్ణుడే, నమక్కే= అనన్యప్రయోజనులమైన మనకే, పఱై= కోరిన ఫలమును, తరువాన్= ప్రసాదించునుగాన, పారోర్= లోకులు, పుగఴ= పొగడునట్లు, ఎమ్= మాయొక్క, పావాయ్= నోమునందు= అవగాహించి, ఏల్, ఓర్= పాద పూరణము.

తా. సంపదచేతఁ బరిపూర్ణమై యొప్పుచున్న గోకులమునందు నిత్యవాసముచేయుచున్న విలక్షణమైన ఆభరణసంపత్తు గల బాలికలారా! పదునైన బల్లెము చేతంబూని క్రూరవ్యాపారము జేయు శ్రీనందగోపునికి పుత్రుడై, నేత్రసౌందర్యముచే పూర్ణమై యొప్పుచున్న యశోద పిరాట్టికి సింహకిశోరమై, చంద్రసూర్యులవంటి తిరుముఖమండలముగల శ్రీకృష్ణుఁడైన నారాయణుఁడే అనన్యప్రయోజనులమైన మనకు, పురుషార్థప్రదాత గావున లోకమునం దందఱు కీర్తించునట్లు మా నోమునందు అవగాహించి తమతమ సంసారతాపము తీరుకొలుకు మార్గళిమాసమందు పూర్ణచంద్రునిచే నొప్పుచున్న మంచిదినమునందు తీర్థమాడ నిచ్చగల వారందఱును రండని శ్రీవిల్లిపుత్తూరినివాసినియైన శ్రీగోదాదేవి తక్కిన గోపికలను కృష్ణసంశ్లేషమునకై పిలుచుచున్నారు.

అవ. మొదటిపాశురమందు. ప్రాప్య (పొందదగినది) ప్రాపక (పొందించునది) అధికారి (పొందుచేతనుని) స్వరూపములను తెలియజేసిరి. ఇందు అట్టియధికారిస్వభావములను ఆనతిచ్చెదరు.

వైయత్తు వాఴ్వీర్ గాళ్ ! నాముమ్ నమ్పావైక్కు
చ్చెయ్యుమ్కిరిశైగళ్ కేళీరో పాల్కడలుళ్
పైయత్తు యిన్ఱ పరమనడిపాడి
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి
మైయి ట్టెఴుదోమ్ మలరిట్టు నాముడియోమ్
శెయ్యాదన శెయ్యోమ్ తీక్కుఱళై చ్చెన్ఱోదోమ్
ఐయముమ్పిచ్చైయు మాన్దనైయుమ్ కైకాట్టి
ఉయ్యుమాఱెణ్ణి యుగన్దేలో రెమ్బావాయ్. 2

టీ. వైయత్తు= భూమియందు, వాఴ్వీర్గాళ్= సుఖించెడు భాగ్యవతులారా, నాముమ్= నమ్= మాయొక్క, పావైక్కు= నోమునకు, శెయ్యుమ్= చేయవలసిన కిరిశైగళ్= కృత్యములను, కేళీరో= వినుడు, (నామ్=మేము) ఎమ్పావాయ్= మా నోమునందు, పాల్కడలుళ్= క్షీరసముద్రమునందు, పైయత్తుయిన్ఱ= తిన్నగా నిద్రబోవుచున్న, పరమన్= సర్వాధికుఁడైన శ్రియఃపతి యొక్క, అడి= తిరువడిగళను, పాడి= అనుసంధించి, నెయ్= నెయ్యితోచేరిన పదార్థములను, ఉణ్ణోమ్= భుజంపము, పాల్= పాలుతోచేరిన పదార్థములను, ఉణ్ణోమ్= భుజింపము, నాట్కాలే– ప్రాతఃకాలమునందు, నీరాడి= తీర్థమాడి, మైయిట్టు= కాటుకపెట్టి, ఎఴుదోమ్= అలంకరించుకొనము, మలర్= పుష్పములను, ఇట్టు= పెట్టి, నామ్= మేము, ముడియోమ్= ముడుచు కొనము, శెయ్యాదన= చేయఁదగనికార్యములను, శెయ్యోమ్= చేయము, తీక్కుఱళై= క్రూరమైన మాటలను, శెన్ఱు= పోయి, ఓదోమ్= చెప్పము, ఐయముమ్= బహుమానమును (యోగ్యులైన వారివిషయమందు నుపకరించుటయును) పిచ్చైయుమ్= భిక్షయును (సన్యాసుల విషయమందును, బ్రహ్మచారుల విషయమందును

నుపకరించుటయును), ఆన్దనైయుమ్= శక్తికొలఁది, కైకాట్టి= చెయిచూపి (ఇచ్చి), ఉయ్యుమ్= ఉజ్జీవించునట్టి, ఆఱు= ప్రకారములను, ఎణ్ణి= తలఁచి, ఉగన్దు= సంతోషించి.

తా. భూమియందు సుఖించుచుండెడు భాగ్యవతులారా! మేము మానోమునకు చేయఁదగిన కృత్యములను జెప్పెదము వినుండు. మానోమునందు యోగ్యులైన వారివిషయమందును, సన్యాసులు బ్రహ్మచారులు వీరలు విషయమందును, శక్తికొలఁది నుపకరించుచు నుజ్జీవించునట్టి ప్రకారములను విచారించి సంతోషించి ప్రాతఃకాలమునలేచి, స్నానాద్యనుష్ఠానములను దీర్చుకొని, క్షీరసముద్రమునందు తిన్నగా యోగనిద్రజేయుచున్న సర్వాధికుఁడైన శ్రియఃపతి తిరువడిగళ ననుసంధించి, భోగ్యాంతరములైన పాలు నెయ్యిని భుజింపము, కాటుకచేత నలంకరించుకొనము, పుష్పములను ముడుచుకొనము, చేయఁదగని కార్యములను చేయము, క్రూరమైన మాటలను చెప్పము.

అవ. మూడవపాశురమున తా మనుష్ఠించు నోమునకు అనుమతి యిచ్చినవారికి గలుగు ఫలమును వివరించుచున్నారు.

ఓఙ్గి యులగళన్ద ఉత్తమన్ పేర్ పాడి
నాఙ్గళ్ నమ్బావైక్కు చ్చాత్తినీరాడినాల్
తీఙ్గిన్ఱి నాడెల్లామ్ తిఙ్గళ్ ముమ్మారిపెయ్దు
ఓఙ్గు పెరుఞ్జెన్నెలూడు కయలుగళ
పూఙ్గువళైప్పోదిల్ పొఱివణ్డు కణ్బడుప్ప
త్తేఙ్గాదే పుక్కిరున్దు శీర్త్తములైపఱ్ఱి
వాఙ్గక్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్పెరుమ్బశుక్కళ్
నీఙ్గాదశెల్వమ్ నిఱైన్దేలో రెమ్బావాయ్. **3**

టీ. నాఙ్గళ్= మేము, నమ్= మాయొక్క, పావైక్కు= నోము కొరకు, ఓఙ్గి= అత్యున్నతుడయి, ఉలగు= లోకములను, అళన్ద= కొలిచిన, ఉత్తమన్= పురుషోత్తముఁడైన సర్వేశ్వరునియొక్క, పేర్= తిరునామమును, పాడి= అనుసంధించి, చాత్తి= నోమునెపమును జెప్పి, నీరాడినాల్= తీర్థమాడినట్లాయెనా, తీఙ్గు= దుర్భిక్షము (అతివృష్టి అనావృష్టిదోషము) ఇన్ఱి= లేక, నాడెల్లామ్= దేశమంతయు, తిఙ్గళ్= మాసమునకు, ముమ్మారి= మూడువర్షములు, పెయ్దు= వర్షించి, ఓఙ్గు= ఉన్నతమైన, పెరుఞ్జెన్నెల్= సమృద్ధిగలసస్యములు యొక్క, ఊడు= మధ్య ప్రదేశమందు, కయల్= మత్స్యములు, ఉగళ= పొర్లుచుండగా, పూమ్= మనోహరమైన, కువళై= కలువలను, పోదిల్= పుష్పమునందు, పొఱి= కాంతిగల, వణ్డు= తుమ్మెద, కణ్ పడుప్ప= నిద్రపోవుచుండగా వళ్ళల్= ఔదార్యముగల, పెరుమ్= శ్రేష్ఠమైన (గొప్పవైన), పశుక్కళ్= పశువులు, తేఙ్గాదే= వెనుదియ్యక, పుక్కు= ప్రవేశించి, ఇరున్దు= కూర్చుండి, శీర్త్త= బలిసిన,ములై= స్తనములను, పఱ్ఱి= పట్టుకొని, వాఙ్గ= పిండఁగా, కుడమ్= కుండలు, నిఱైక్కుమ్= నిండించునట్టి, నీఙ్గాద= ఎడతెగని, శెల్వమ్= ఐశ్వర్యము, నిఱైన్దు= సంపూర్ణమౌను.

తా. మేము మాయొక్క నోముకొఱకు అత్యున్నతముగా పెరిగి లోకములను కొలిచిన పురుషోత్తముడైన సర్వేశ్వరుని యొక్క తిరునామ మనుసంధించి తీర్థమాడినట్టైన, దేశమంతయు దుర్భిక్షము పోయి మాసమునకు మూడువర్షములు వర్షించి సస్యములు సమృద్ధిగా నున్నతమై పెరిగి, ఆమధ్య ప్రదేశమునందు మత్స్యములు పొర్లుచును, మనోహరమైన కలువపుష్పములు యందు తుమ్మెదలు మైమఱచి నిద్రబోవుచును ఔదార్యముగల గొప్పపశువులు వెనుతియ్యక ప్రవేశించి స్థావర ప్రతిష్ఠగా గూర్చుండి బలిసిన స్తనములను పట్టి పిండెదు కొలఁది కుంభములు నిండించుననియు ఎడతెగని సంపదయును సంపూర్ణమౌను.

అవ. నాలుగవపాశురమున వర్షాదిదేవతయగు పర్జన్యుడు గోపీజనసహితమగు గోష్ఠియందు శేషపడుటకు యత్నింపగా, గోపిమారలు ఈరీతిగ ప్రవర్తింపవలయునని నియమించుచున్నారు.

ఆఴిమఴైక్కణ్ణా ఒన్ఱునీకైకరవేల్
ఆఴియుట్పుక్కు ముగన్దుకొడార్త్తేఱి,
ఊఴిముదల్వ నురువమ్పోల్ మెయ్‌కఱుత్తు,
పాఴియన్దోళుడై ప్పఱ్పనాపన్ కైయిల్
ఆఴిపోల్ మిన్ని, వలమ్పురిపోల్ నిన్ఱదిర్న్దు,
తాఴాదేశార్ఙ్గముదైత్తశరమఴైపోల్
వాఴవులగినిల్పెయ్‌దిడాయ్ నాఙ్గళుమ్
మార్గఴినీరాడమగిఴ్న్దు, ఏలోరెమ్బావాయ్. 4

టీ. ఆఴి= గంభీరమైన, మఴై= వర్షమునకు, కణ్ణా= నిర్వాహకుఁడైన పర్జన్యుఁడా, ఒన్ఱుమ్= కొంచెమయిన, నీ= నీవు, కైకరవేల్= ఔదార్యమును దాచకుండ, ఆఴియుళ్= సముద్రములో, పుక్కు= ప్రవేశించి, ముగన్దుకొడు= జలపానము చేసి, ఆర్త్తు= ధ్వనిచేసి, ఏఱి= అకాశమునకెగసి, ఊఴి= కాలోపలక్షిత సకల పదార్థములకు, ముదల్వన్= కారణభూతుఁడైన సర్వేశ్వరునియొక్క, ఉరువమ్పోల్= తిరుమేనివలె, మెయ్= దేహమును, కఱుత్తు నలుపుచేసుకొని, పాఴి= బలముకలిగిన, అమ్= సుందరమైన, తోళ్= భుజములు, ఉడై= గల, పఱ్పనాపన్= పద్మనాభునియొక్క, కైయిల్= శ్రీహస్తమందున్న, ఆఴిపోల్= చక్రమువలెనే, మిన్ని= మెఱసి, వలమ్పురిపోల్= శంఖమువలెనే, నిన్ఱు= నిలిచి, అదిర్న్దు= గర్జించి, తాఴాదే= ఎడతెగక,

శార్ఙ్గమ్= శ్రీశార్ఙ్గముచే, ఉదైత్త= విడువఁబడిన, శరమఴైపోల్= బాణవర్ష మువలెనే, ఉలగినిల్ వాఴ= లోకమందుండువారలు సుఖించునటులను, మగిఴ్న్దు= సంతోషించి, నాఙ్గళుమ్= మేమును, మార్గఴి= మార్గళిమాసమందు, నీరాడ= తీర్థమాడుకొలకును, పెయ్‌దిడాయ్= వర్షింపుము.

తా. గంభీరమైన వర్షమునకు నిర్వాహకుఁడైన ఓపర్జన్యుడా! నీవు నీయౌదార్య మొకించుకైన దాఁచకుండ సముద్రములో బ్రవేశించి జలమును గ్రహించుకొని ధ్వనిచేసి నీవున్న మండలమున కేగి కాలోపలక్షిత సకలపదార్థములకుఁ గారణభూతుఁడైన సర్వేశ్వరుని తిరుమేని వలెనే దేహమును నలుపుచేసుకొని బలము కలిగి సుందరమైన భుజములు గల పద్మనాభుని యొక్క శ్రీహస్తము నందున్న చక్రము వలెనే మెఱసి శంఖమువలెనే నిలిచిగర్జించి, వెనుక దీయక శ్రీశార్ఙ్గముచే విడువఁబడినబాణవర్షము వలెనే లోకమందుండువారు సుఖమును బొందు నట్లును మేమును మార్గళిమాసమందు సంతోషించి తీర్థమాడుకొలకును వర్షింపుమా యని శ్రీగోదా పిరాట్టి గోపికలతోగూడ వరుణునికి నియమించుచున్నారు.

అవ. అయిదవపాశురమందు గోపికలలో నొకరు మనయిష్టము నెఱవేరునా యని శంకింపఁగా, భగవన్నామసంకీర్తనముఁ జేయ సర్వపాపములు నశించునని యానతిచ్చెదరు.

మాయనై మన్ను వడమదురై మైన్దనై
త్తూయ పెరునీర్ యమునైత్తుఱైవనై

ఆయర్ కులత్తినిఱ్ఱోన్ఱుమ్ మణివిళక్కై
త్తాయైక్కుడల్ విళక్కమ్ శెయ్ద తామోదరనై,
తూయోమాయ్వన్దు నామ్ *తూమలర్ తూవి త్తొళుతు
వాయినాఱ్పాడి మనత్తినాఱ్చిన్దిక్క
పోయపిళైయుమ్ పుకుతరువానిన్ఱనవుమ్
తీయినిఱ్ఱూశాగుమ్ శెప్పేలోరెమ్బావాయ్. **5**

టీ. మాయనై= ఆశ్చర్యగుణచేష్టితములుగలవానిని, మన్ను= నిత్యభాగవతసంబంధముగల, వడమదురై= ఉత్తరమధురకు, మైన్దనై= నిర్వాహకుని, తూయ= పరిశుద్ధమైన, పెరునీర్= అగాధజలము గలిగిన, యమునై= యమునానదియందు, తుఱైవనై= సంచరించే రేవుగలవానిని, ఆయర్= గోపాలురయొక్క, కులత్తినిల్= కులమునందు, తోన్ఱుమ్= ప్రకాశించుచున్న, మణివిళక్కై= మంగళదీపమైనవానిని, తాయై= యశోదపిరాట్టియొక్క, కుడల్= గర్భమును, విళక్కం శెయ్త= ప్రకాశింపజేసిన, తామోదరనై= దామోదరుఁడను పేరుగల సర్వేశ్వరుని (దామోదరుడు= చిన్నముల్లదారముచే కట్టఁబడినవానిని), తూయోమాయ్= పరిశుద్ధులమై, వన్దు= వచ్చి, నామ్= మనము, తూమలర్= పరిశుద్ధమైన పుష్పములను, తూవి= సమర్పించి, తొళుదు= అంజలిఁజేసి వాయినాల్= నోటిచే, పాడి= గుణానుభవముచేసి, మనత్తినాల్ మనసుచే, శిన్దిక్క= ధ్యానించినట్లైతే, పోయపిళైయుమ్= పూర్వాఘములను, పుగుదరువానిన్ఱనవుమ్= ఉత్తరాఘములను, తీయినిల్= అగ్నియందుంచిన, తూశు= దూదివలెనే, ఆగుమ్= అవునుగాన, శెప్పు= (వానితిరునామమును) చెప్పుదురుగాక.

---

* తూమలర్కళ్ త్తూయ్త్తొళుదు – అని పాఠాంతరము.

తా. స్థిరకీర్తిఁజెందిన యుత్తరమధురయందు శ్రేయోంశముగల శిశువై ఆశ్చర్యగుణ చేష్టితములు గలవాఁడును, మిక్కిలి జలము గలిగి పరిశుద్ధమై యొప్పుచున్న యమునానదియందు రేవు గలవాఁడును, గోపాలకులమునకు మంగళదీపమై విలసిల్లువాఁడును, యశోదపిరాట్టి గర్భమును బ్రకాశింపఁ జేసినవాఁడును, దామోదరుఁడను తిరునామము గలవాఁడును నైన సర్వేశ్వరుని సన్నిధికి మనము శుచిగావచ్చి పరిశుద్ధమైన పుష్పములను సమర్పించి అంజలిఁజేసి, వాక్కుచే వారి కల్యాణగుణముల ననుసంధించి మనసుచే ధ్యానము చేసినట్లైతే మనయొక్క పూర్వాఘములను ఉత్తరాఘములను అగ్నియందుఁబడిన దూదివలెనే సమసిపోవునుగాన వారి తిరునామమనుసంధింపుఁడని గోపికలకు గోదాపిరాట్టిగారు నియమించుచున్నారు.

అవ. 6వ పాట్టుక్రింద మార్గళిత్తింగళ్ మొదలు అయిదుపాశురములచే కృష్ణానుభవమునకు ముఖ్యమైన ఉపకరణములను జెప్పి తర్వాత పదిపాశురములచే ఆ యుపకరణములను అనుభవించువారిని లేపుటయై యున్నది. వానిలో ఈ పాట్టునందు నోముయొక్క రుచిని గుర్తెఱుగని యొక తెను లేపుచున్నారు.

పుళ్ళుమ్శిలమ్బినగాణ్ పుళ్ళరైయన్కోయిలిల్
వెళ్ళైవిళిశఙ్గిన్ పేరరవమ్ కేట్టిలైయో
పిళ్ళాయెళున్దిరాయ్ పేయ్ములైనఞ్జుణ్డు
కళ్ళచ్చగడమ్ కలక్కళియక్కాలోచ్చి
వెళ్ళత్తరవిఱ్ఱుయిలమర్న్దవిత్తినై
ఉళ్ళత్తుక్కొణ్డు మునివర్గళుమ్ యోగిగళుమ్

మెళ్ళవెళ్ళున్దరియెన్ఱ పేరరవమ్
ఉళ్ళమ్పుకున్దు కుళిర్న్దేలో రెమ్బావాయ్. 6

టీ. పేయ్= పూతనయొక్క, ములై= స్తనమూయందున్న, నఞ్జు= విషమును, ఉణ్డు= బొక్షించి, కళ్ళమ్= వంచనబుద్ధితో, శగడమ్= బండూరూపమైనచ్చిన రాక్షసుని (శకటాసురుని), కూక్కళ్రియ–కీళ్ళసందూయు వదిలేటట్టుగా, కాలోచ్చి= తిరువడూగళుచాచి, వెళ్లత్తు= క్షీరసముద్రమునందు, అరవిల్= తిరువనంతాళ్ర్వాని మీదను, తుయిల్= యోగనిద్రతో, అమర్న్ద– అమరియున్న, విత్తినై= కారణభూతుఁడైన సర్వేశ్వరుని, ఉళ్లత్తు= మనసూనందు, కొణ్డు= ఉంచుకొని, మునివర్గళుమ్= మననశీయులైన మహర్షూయను, యోగిగళుమ్= యోగాభ్యాసూనుసందానానిష్ఠూయను, మెళ్ళ= తిన్నగా, ఎళ్లున్దు= లేచి, అరియెన్ఱ= హరిహరీయనెడూ, పేరరవమ్= పెద్దధ్వని, ఉళ్లమ్= మనసూనందు, పుగున్దు= ప్రవేశించి, కుళిర్న్దు= ఆనందింపఁ జేయుచుండ, పుళ్లుమ్= పక్షూయ, శిలమ్బినగాణ్= ధ్వనిచేసి లేచిపోవుచున్నవి, పుళ్= పెరియతిరువడూకి, అరైయన్= ప్రభూవగు సర్వేశ్వరునియొక్క, కోయిలిల్= కోవెూయందు, వెళ్ళై= ధావళ్యమైన, విళి= అందరినిపిలిచేటట్టు ఘోషించెడూ, శఙ్గిన్= శంఖముయొక్క, పేరరవమ్= పెద్దధ్వనిని, కేట్టిలైయో= వినలేదా, పిళ్లాయ్= ఓపసిదానా, ఎళ్లున్దిరాయ్= లేచిరా.

తా. ఓపసిచిన్నదానా ! పూతనయొక్క స్తనమూయందున్న విషమును భక్షించి దానిం గూల్చియు, దొంగతనముగా బండూరూపమై వచ్చిన రాక్షసుని కీళ్లసందూయు వదిలేటట్టుగాఁ దమ తిరువడూగళుతో దన్నియు సముద్రమునందు తిరువనంతాళ్ర్వాని మీదను యోగనిద్రతో నమరియున్న కారణభూతుఁడైన సర్వేశ్వరుని మహర్షూయను, యోగూయను మనసూ నందుంచుకొని తిన్నగా లేచి హరిహరీయని యనుసంధించుచున్న గొప్పధ్వని

మనసూ నందుఁబ్రవేశించి యానందింపఁజేయుచుండగా పక్షూయ ధ్వనిచేసి లేచి పోవుచున్నవి. పెరియతిరువడూకిఁ బ్రభూవగు సర్వేశ్వరుని కోవెూయందు ధావళ్యమైన శంఖముచే పిూచుచుండెడూ గొప్ప ధ్వనిని వినలేదా! కావున నిద్రలోనుండూ లేవుమాయని పిూచుచున్నారు.

అవ. 7వ పాట్టు భగవద్విషయరుచి యెూగియును మూచి పరుండూ యుండు నొకతెను లేవుచున్నారు.

కీశుకీశెన్ఱెఙ్గు మానైచ్చాత్తఙ్గూన్దు
పేశినపేచ్చరవఙ్కేట్టిలైయో పేయ్ప్పెణ్ణే !
కాశుమ్పిూప్పుమ్ కూకూప్ప క్కై పేర్తు
వాశ నూఱుఙ్గుళ లాయ్చ్చియర్ మత్తినాల్
ఓశై పడుత్త తయిరరవమ్ కేట్టిలైయో
నాయగప్పెణ్బిళ్ళాయ్ నారాయణన్మూర్త్తి
కేశవనై ప్పాడవుమ్ నీ కేట్టేకిడత్తియో
తేశముడైయాయ్ ! తిూవేలో రెమ్బావాయ్. 7

టీ. కీశుకీశెన్ఱు= కీచుకీచని, ఎఙ్గుమ్= సర్వదిక్కూయందును, ఆనైచ్చాత్తన్= భారద్వాజపక్షూయ, కూన్దు= కలిసి, పేశిన= వచించిన, పేచ్చు= మాటూ, అరవమ్= ఆరవారధ్వనిని, కేట్టిలైయో= వినలేదో, పేయ్ప్పెణ్ణే= వెఱ్ఱిదానా, కాశుమ్= అచ్చుపుస్తెూయను, పిూప్పుమ్= నిడూవిగానుండు పుస్తెూయను, కూకూప్ప= ధ్వనించుచుండఁగా, కై= చెయ్యి, పేర్తు= యెత్తి, వాశనూఱుమ్= మిక్కిలి పరిమళించుచున్న, కుళ్రల్= కురూయగూ, ఆయ్చ్చియర్= గొల్లపణతూయ, మత్తినాల్= కవ్వముచేత, ఓశైపడుత్త= ధ్వనింపచేయుచున్న, తయిర్= పెరుగుయొక్క, అరవమ్= ధ్వనిని, కేట్టిలైయో=

వినలేదో, నాయగప్పెణ్బిళ్ళాయ్= బాలికోత్తమలారా, నారాయణన్= శ్రియః పతియొక్క, మూర్తి= అవతారమైన, కేశవనై= కేశియను రాక్షసుని సంహారముచేసిన శ్రీకృష్ణుని, పాడవుమ్= పాడుచుండగా, నీ=నీవు, కేట్టే= వినుచుండియుయే, కిడత్తియో= పడుకొన్నావో, తేశముడయాయ్= తేజసుగుదానా, తిఱ–తలుపుతియ్యుమా.

తా. తెల్లవారుసమయము నెఱుఁగక పడుకొని నిద్రఁబోవుచున్న యొక గోపకన్యకయొక్క తిరుమాళిగకు గోదాపిరాట్టి గారు వేంచేసి, ఓవెఱ్ఱిదానా! తెల్లవారిన సమయమయ్యును యింకా నిద్రపోవుటయేమి? తెల్లవారినందుకు సూచకముగా భారద్వాజపక్షులు సర్వదిక్కులయందును వ్యాపించి కీచుకీచని పలికెడు వాక్యధ్వనిని వినలేదో ? అచ్చుపు స్త్రీలును, నిడువిగా నుండు పుస్త్రీలును గుగుయని ధ్వనించునట్లు చెయ్యిదీసి మిక్కిలి పరిమళించుచున్న కొప్పులుగల గొల్లపడతులు కవ్వముచేత పెరుగు చిలుకుటవలన గలిగిన ధ్వనిని వినలేదో ? నారాయణుని యవతారమై కేశియను రాక్షసుని సంహరించినందుచేతఁ గేశవుడను తిరునామము గలిగిన శ్రీకృష్ణునియొక్క కల్యాణగుణములను పాడుచుండఁగా వింటూ నిద్రఁపోవుచున్నావో? తేజస్సుగల ఓబాలికోత్తమా! తలుపు తియ్యుమా యని యాజ్ఞాపించుచున్నారు.

అవ. 8వ పాట్టు అందరు వచ్చి పిలుచునంత కృష్ణునికి ప్రియతము రాలుగ నుండు నొకతెను లేపుచున్నారు.

కీழ్వానమ్ వెళ్ళెన్డు ఎరుమై, శిఱువీడు
మేయ్వాన్ పరన్దనగాణ్ మిక్కుళ్ళపిళ్ళైగళుమ్,

పోవాన్పోగిన్ఱారై, పోగామల్కాత్తున్నై
క్కూవువాన్ వన్దునిన్ఱోమ్ కోతుకలముడైయ
పావాయ్! ఎழுన్దిరాయ్ పాడిప్పఱైకొణ్డు,
మావాయ్ పిళన్దానై మల్లరైమాట్టియ
దేవాదిదేవనై చ్చెన్ఱునామ్ శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్న్దరుళేలో రెమ్బావాయ్. **8**

టీ. కీழ్= తూర్పుదిక్కునందు, వానమ్= ఆకాశము, వెళ్ళెన్డు= తెల్లపడగా, ఎరుమై= మహిషములు, శిఱువీడు= కొంతసేపు, మేయ్వాన్= మేయునిమిత్తమై, పరన్దనగాణ్= వ్యాపించినవి, మిక్కుళ్ల= తక్కిన, పిళ్ళైగళుమ్= బాలికలందరును, పోవాన్= పోవలెనను తలంపుగలిగి, పోకిన్ఱారై= పోవుచుండువారలను, పోగామల్= పోకుండునట్లు, కాత్తు= నిలిపి, ఉన్నై= నిన్ను, కూవువాన్= పిలుచు నిమిత్తమై, వన్దు= వచ్చి, నిన్ఱోమ్= నిలుచుకొనియున్నాము, కోతుకలముడైయ= కౌతూహలముగల, పావాయ్= సమానరహితమైన ఓచిన్నదానా, ఎழுన్దిరాయ్= లేవుము, పఱై= వాద్యవిశేషమును, కొణ్డు= కొని, పాడి= శ్రీకృష్ణుని కల్యాణగుణములనుసందించి, మా= తురగరూపుఁడైన కేశి యను రాక్షసునియొక్క, వాయ్= నోరును, పిళన్దానై= చీల్చినవాఁడును, మల్లరై= చాణూరముష్టికులను, మాట్టియ= సంహరించిన, దేవాదిదేవనై= దేవాదిదేవుఁడునునైన సర్వేశ్వరుని, శెన్ఱు= సన్నిధికిపోయి, నామ్= మనము, శేవిత్తాల్= సేవించినట్లైతే, ఆవావెన్ఱు= అయ్యోయని, ఆరాయ్న్దు= విచారించి, అరుళ్= కృపచేయును.

తా. గోదాదేవిగారి నొక గోపబాలిక తెల్లవారినందుకు దృష్టాంతమేమైనను గలదాయని యడుగగా, అసమానకౌతూహలముగల యోచిన్నదానా!

తూర్పుదిక్కు ఆకాశము తెల్లబడగా, మహిషములు కొంతసేపు పచ్చికను మేయునిమిత్తమై యంతట వ్యాపించినవి. నీకంటె నితరబాలికలందఱును బోవుటయుననెడు తలంపు గలిగి పోవుచుండెడు వారలను బోనివ్వక నిన్ను పిలుచుటకొఱకు వచ్చి నిలిచియున్నాము. తురగరూపుఁడైన కేశియను రాక్షసునినోరు చీల్చినవాడును, చాణూరముష్టికులను సంహరించినవాడును, దేవాదిదేవుఁడునునైన శ్రీకృష్ణుని కల్యాణగుణములు ననుసంధించి వాద్యవిశేషములను గొని మనము వారి సన్నిధికిఁబోయి శరణాగతి చేసినట్లైన వారు కరుణించి విచారించి కావలసిన యభీష్టములను కృపచేయుదు గావున వాని కృపకుఁ బాత్రభూతురాలైన నీవు లేచి రావమ్మా యని పిలుచుచున్నారు

అవ. 9వ పాట్టు కృష్ణుడు తనవస్తువును తానే యంగీకరించునుగాక యని నిర్భరురాలుగా నుండు నొకతెను లేపుచున్నారు.

తూమణిమాడత్తు చ్చుత్తుమ్ విళక్కెరియ
తూపమ్ కమழ త్తుయిలణైమేల్ కణ్వళరుమ్
మామాన్మగళే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్
మామీర్ ! అవళై యెழుప్పీరో ఉన్మగళ్ తాన్
ఊమైయో? అన్ఱిచ్చెకుడో ? వనన్దలో ?
ఏమప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో ?
"మామాయన్, మాదవన్, వైకున్దన్" ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్. **9**

టీ. తూ= పరిశుద్ధమైన, మణి= మాణిక్యఖచితమయిన, మాడత్తు= గృహమునందు, శుత్తుమ్= చుట్టును, విళక్కు= దీపము, ఎరియ= మండుచుండఁగా, తూపమ్= సాంబ్రాణిపొగ, కమழ= పరిమళింపఁగా, తుయిల్= నిద్రింపయోగ్యమైన, అణైమేల్= తల్పమందు, కణ్వళరుమ్= నిద్రపోవుచున్న, మామాన్= మామగారియొక్క, మకళే= కూతురా, మణిక్కతవమ్= మణిమయమైయొప్పుచున్న తలుపుయొక్క, తాళ్= గడెను, తిఱవాయ్= తియ్యవలెను, మామీర్= ఓయత్తగారూ, అవళై= ఆమెను, ఎழుప్పీరో= లేపండూ, ఉన్మగళ్ తాన్= నీకూతురు, ఊమైయో= మూగదో, అన్ఱి= లేక, శెకుడో= చెవిటిదో, అనన్దలో= కృష్ణసంశ్లేషాయాసము వల్ల యిప్పుడే నిద్రపోవుచున్నదో, ఏమప్పట్టాళో= లేవకుండునట్లు కావలియందుంచబడ్డదో, పెరున్దుయిల్పట్టాళో= దీర్ఘనిద్రపోవుచున్నదో, మామాయన్= ఆశ్చర్యగుణచేష్టితములుగల, మాదవన్= శ్రియఃపతి, వైకున్దన్= వైకుంఠుఁడు, ఎన్ఱెన్ఱు (ఎన్ఱు, ఎన్ఱు)= అని అని, నామమ్= వాని తిరునామములను, పలవుమ్= అనేకములను, నవిన్ఱు= చెప్పి, మన్దిరప్పట్టాళో= మంత్రింపఁబడ్డదో.

తా. పరిశుద్ధములగు మణులచేతఁ జెక్కి చొక్కమయి దొరగద్దగాయమానమై మెఱయుచున్న గృహముచుట్టును దీపములు మండుచుండఁగా సాంబ్రాణిపొగ పరిమళించుచుండఁగా నిద్రింపయోగ్యమైన తల్పమందు నిద్రపోవుచున్న మామకూతురా! మణిమయమై యొప్పుచున్న తలుపుయొక్క గడెను తియ్యవలయునని యొక గోపబాలికను గోదాదేవిగారు లేపగా ఆమె ప్రత్యుత్తర మేమియు నివ్వకుండానందున ఆ బాలికయొక్క తల్లిని అత్తగారని సంబోధించి నీ కొమార్తె మాట్లాడకుండుటకు మూగదో లేక చెవిటిదో కాక అపరరాత్రియందు నిద్రకు బ్రవేశించినదో కావలియందుంచబడ్డదో దీర్ఘనిద్ర పోవుచున్నదో ఆశ్చర్యగుణచేష్టితములు గలవాడును శ్రియఃపతియును వైకుంఠుఁడనియును వానియొక్క అనేకములైన తిరునామములను వల్లించి లేపుడని చెప్పుచున్నారు.

అవ. 10వ పాట్టు కృష్ణుడే తనవద్ద వచ్చునంతటి శౌర్యము గలయొకతెను లేపుచున్నారు.

నోఱ్ఱుచ్చువర్కమ్ పుకుగిన్ఱ వమ్మనాయ్ !
మాఱ్ఱమున్దారారో వాశల్ తిఱవాదార్,
నాఱ్ఱత్తుఴాయ్ముడి నారాయణన్ నమ్మాల్
పోఱ్ఱప్పఱైదరుమ్పుణ్ణియనాల్, పణ్డొరునాళ్
కూఱ్ఱత్తిన్ వాయ్వీఴ్న్ద కుమ్బకరణనుమ్
తోఱ్ఱుమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో
ఆఱ్ఱవనన్దలుడైయాయ్ ! అరుఙ్గలమే !
తేఱ్ఱమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్. **10**

టీ. నోఱ్ఱు= నోమునోచి, శువర్కమ్= సుఖమును, పుకుకిన్ఱ= అనుభవించుచున్న, అమ్మనాయ్= తల్లియై, వాశల్= తలుపు, తిఱవాదార్= తియ్యనివారు, మాఱ్ఱముమ్= ఒక ప్రత్యుత్తరమైనను, తారారో= ఇవ్వరో, నాఱ్ఱత్తుఴాయ్= పరిమళించుచున్న తిరుత్తుఴాయ్= మాలికను, ముడి= తిరుముడియందుగల, నారాయణన్= సర్వేశ్వరుఁడు, నమ్మాల్= మనచేతను, పోఱ్ఱ= మంగళాశాసనముచేయబడి, పఱై= పురుషార్థమును, తరుమ్= యిచ్చునట్టి, పుణ్ణియనాల్= ధర్మాత్ముడైన యతనిచేత, పణ్డు= పూర్వము, ఒరునాళ్= ఒక కాలమందు, కూఱ్ఱత్తిన్= మృత్యువుయొక్క, వాయ్= నోటిలో, వీఴ్న్ద= పడిన, కుమ్బకరణనుమ్= కుంభకర్ణుఁడును, ఉనక్కే= నీకే, తోఱ్ఱు= ఓడి, పెరున్దుయిల్= దీర్ఘనిద్రను, తాన్= అతఁడు, తన్దానో= ఇచ్చినాఁడో, ఆఱ్ఱవనన్దల్= మహానిద్ర, ఉడైయాయ్= కలదానా, అరుమ్=

దుర్లభమగు, కలమే ఆభరణమైనదానా, తేఱ్ఱమాయ్= తెలివిదెచ్చుకొని, వన్దు= వచ్చి, తిఱ= తలుపుతెరువుము.

తా. నోమునోచి సుఖమనుభవించుచున్న తల్లీ ! తలుపు తియ్యని వారొక ప్రత్యుత్తరమైనను జెప్పరో? పరిమళించుచున్న తిరుత్తుళాయ్మాలికను దిరుముడియందుఁగల సర్వేశ్వరుఁడు మనచే మంగళాశాసనము చేయబడఁగా మనకు పురుషార్థమును బ్రసాదించునట్టి ధర్మాత్ముఁడైన యతనిచేత పూర్వమొకకాలమందు మృత్యువుయొక్క నోటిలోఁబడిన కుంభకర్ణుఁడు నీకే దీర్ఘనిద్ర నిచ్చినాడో? ఓమహానిద్రగలదానా! మాకు దుర్లభంబగు నాభరణస్థానమయినదానా నీవు తెలివిదెచ్చుకొనివచ్చి తలుపు తెరువుమా యని యొకగోపబాలికను గోదాదేవిగారు పిలుచుచున్నారు.

అవ. 11వ పాట్టు సకలవిభవములు గొప్పగా నుండు నొకతెను లేపుచున్నారు.

కఱ్ఱుక్కఱవై క్కణఙ్గళ్ పలకఱన్దు,
శెఱ్ఱార్ తిఱలఴియచ్చెన్ఱు శెరుచ్చెయ్యుమ్
కుఱ్ఱమొన్ఱిల్లాద కోవలర్తమ్ పొఱ్కొడియే!
పుఱ్ఱర వల్ గుల్ పునమయిలే! పోదరాయ్
శుఱ్ఱత్తు త్తోఴిమారెల్లారుమ్ వన్దు, నిన్
ముఱ్ఱమ్ పుగున్దు ముగిల్ వణ్ణన్ పేర్పాడ,
చ్చిఱ్ఱాదే పేశాదే శెల్వప్పెణ్డాట్టి నీ !
ఎఱ్ఱుక్కుఱఙ్గుమ్ పొరుళేలో రెమ్బావాయ్ **11**

టీ. కఱ్ఱు= తొలిత నీనినదూడలు గల, కఱవై= పశువుల యొక్క, పల= అనేకములైన, కణఙ్గళ్= సమూహములను, కఱన్దు= పితికి, శెఱ్ఱార్= శత్రువులయొక్క, తిఱల్= సమూహములు, అఴియ= నశించునట్లు, శెన్ఱు=

ఎదురేగి, శెరు= యుద్ధము, శెయ్యుమ్= చేయుచున్న, కుఱ్ఱమ్= దోషము, ఒన్రు= ఒకటియు, ఇల్లాత= లేని, కోవలర్తమ్= గోపాలకులయొక్క, పొఱ్కొడియే= స్వర్ణలతవంటిదానా, పుఱ్ఱరవు= పుట్టలోనున్న సర్పపుపడగవంటి, అల్గుల్= నితంబప్రదేశముగలదానా, పునమ్= అడవిలోనున్న, మయిలే= నెమలివంటిదానా, పోతరాయ్= లేచిరావమ్మా, శుఱ్ఱత్తు= బంధుత్వ మందుండు, తోళ్ళిమార్= చెలికత్తెలు, ఎల్లారుమ్= అందరును, వన్దు= వచ్చి, నిన్= నీయొక్క, ముఱ్ఱమ్= వాకిటిలో, పుకున్దు= ప్రవేశించి, ముకిల్= మేఘము వలెనే యొప్పుచున్న, వణ్ణన్= తిరుమేనువర్ణముగల సర్వేశ్వరునియొక్క, పేర్= తిరునామములను, పాడ= పాడుచుండగా, శిఱ్ఱాదే= కదలక, పేశాదే= మాట్లాడకయున్న, శెల్వప్పెణ్డాట్టి= ఐశ్వర్యవతియైన, నీ=నీవు, ఉఱజ్గుమ్పొరుళ్= ఇట్లు నిద్రపోవుట, ఎఱ్ఱుక్కు= ఎందుకు?

తా. దూడలుగల యనేక పశుసమూహములను బితుకునట్టి శక్తిగలవారును, శత్రుసైన్యంబుల నెదిరించి నుక్కడంగింపఁ జేయునట్టిశౌర్యము గలవారును, దోషమొకటియు లేని వారును నైన గోపాలకులయొక్క బంగారపుతీఁగెవంటిదానా! పుట్టలోనున్న సర్పము పడగవంటి నితంబప్రదేశము గలదానా! అడవిలోనున్న నెమలివంటి కొప్పుగలదానా! బంధుత్వమందుండు చెలియలందరును వచ్చి నీయొక్క వాకిలియందుఁ బ్రవేశించి మేఘవర్ణుఁడైన సర్వేశ్వరుని యనంతకల్యాణగుణములను పాడుచుండఁగా కదలక మాట్లాడకయున్న ఐశ్వర్యసంపూర్ణురాలా ! నీవిట్లు నిద్ర పోవుటకు ప్రయోజనం బేమి లేచి రావమ్మా యని యొక గోపబాలికను గోదాదేవిగారు పిలుచుచున్నారు.

అవ: 12వ పాట్టు చక్రవర్తి తిరుమకనును, (శ్రీరాములవారిని) విడువకుండు లక్ష్మణస్వామి (ఇళైయపెరుమాళ్ల) వలె కృష్ణని

యెడబాయకుండువాని చెల్లెలగుటచేత శ్లాఘ్యురాలగు నొకతెను లేపుచున్నారు.

కనైత్తిళజ్గఱ్ఱెరుమై కన్రుక్కిరజ్గి,
నినైత్తుములైవళ్ళియే నిన్రుపాల్శోర,
ననైత్తిల్లమ్ శేరాక్కుమ్ నచ్చెల్వన్తజ్గాయ్ !
పనిత్తలై వీళ్ళనిన్ వాశల్కడైపఱ్ఱి,
శినత్తినాఱ్ఱెన్నిలజ్గైక్కోమానైచ్చెఱ్ఱ,
మనత్తుక్కినియానైప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తానెళ్ళున్దిరాయ్ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మాఱిన్దేలో రెమ్బావాయ్. **12**

టీ. ఇళంకన్రు= పసిదూడలుగల, ఎరుమై= మహిషములు, కనైత్తు= అరచి, కన్రుక్కు= దూడలకు, ఇరజ్గి= కరుణచేసి, నినైత్తు= తలచి, ములైవళ్ళియే= స్తనమార్గములగుననే, నిన్రు= మారకనిలిచి, పాల్= పాలును, శోర= స్రవించుచుండఁగా, ననైత్తు= తడుపి, ఇల్లమ్= గృహమును, శేరు= బురదగా, ఆక్కుమ్= చేయుచున్న, నల్= మంచి, శెల్వం= సంపదగలవానియొక్క, తజ్గాయ్= తోడుఁ బుట్టినదానా, పని= మంచు, తలై= తలమీదను, వీళ్ళ= పడుచుండగా, నిన్= నీయొక్క, వాశల్= వాకిలియందుండెడు, కడై= దండెలగను, పఱ్ఱి= పట్టుకొని, శినత్తినాల్= కోపముచేతను, తెన్= దక్షిణదిక్కు నందుండెడు, ఇలజ్గై=లంకకు, కోమానై= ప్రభులవగు రావణుని, శెఱ్ఱ= చంపినవారును, మనత్తుక్కు= మనసులనకు ఇనియానై= బోగ్యులైయాతుఁడైన చక్రవర్తి త్రిరుమగనారును, పాడలవుమ్=

పొడుచుండగా, నీ=నీవు, వాయ్= నోరును, తిఱవాయ్= తెరువక యున్నావు, అనైత్తిల్లత్తారుమ్= వూరిలో కాపురము చేయువారందఱును, అఱిన్దు= ఎఱుగునట్లు, ఈదు= ఇది, ఎన్న= ఏమి, పేరూఱక్కమ్= పెద్దనిద్ర ఇనిత్తాన్= ఇకనైనా, ఎழுన్దిరాయ్= లేచిరావమ్మా.

తా. లేతదూడలుగల మహిషములు అఱచుచు దూడల విషయమందు దయచే వానినిదలచి స్తనమార్గముననుండా పాలు స్రవించుచుండగా గృహమంతయుం దడాపి బురదగా జేయుచున్న మంచిసంపద గలవానియొక్క తోడబుట్టినదానా! మంచు మా తలమీదను పడుచుండగా నీయొక్క వాకిలి పంచనుబట్టుకొని కోపముచేత దక్షిణదిక్కునందుండెడులంకకుఁ బ్రభువగు రావణుని జంపినవాఁడును, మనసులనకు బోగ్యభూతుఁడును నైన చక్రవర్తి త్తిరుమగనారును మేమందఱమున్ను గూడా పొడుచుండగా, నీవు మాత్రము నోరు తెరువక యున్నావు. ఊరిలో నున్న వారందఱును యెఱుగునట్లు ఇది యేమి పెద్దనిద్ర? ఇక నైనను లేచి రావమ్మా యని గోదాదేవిగారు గోపబాలికలతోడంగూడా హెచ్చుచున్నారు.

అవ. 13వ పాట్టు మన నేత్రసౌందర్యమున్నట్లయితే తానే వచ్చుచున్నాడని శయనించి యుండు నొకతెను లేపుచున్నారు.

పుళ్ళిన్వాయ్కీణ్డానైప్పొల్లావరక్కనై
క్కిళ్ళిక్కళైన్దానైక్కీర్త్తిమైపాడిప్పోయ్
పిళ్ళైగళెల్లారుమ్ పావైక్కళమ్ పుక్కార్
వెళ్ళియెழுన్దు వియాழ ముఱఙ్గిర్రు

పుళ్ళుమ్శిలుమ్బినగాణ్ పోదరిక్కణ్ణినాయ్ !
కుళ్ళక్కుళిరక్కుడైన్దు నీరాడాదే
పళ్ళిక్కిడత్తియో పావాయ్ నీ? నన్నాళాల్
కళ్ళమ్తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్. **13**

టీ. పుళ్ళిన్= బకాసురునియొక్క, వాయ్= నోరును, కీణ్డానై= చీల్చినవాడును, పొల్లా= దుష్టుఁడైన, అరక్కనై= రాక్షసుఁడగు రావణుని, కిళ్ళి= వేరుతో పెరికి, కళైన్దానై= పారవైచినచక్రవర్తి తిరుమగనారుయొక్క, కీర్త్తిమై= వీరచరితమును, పాడిప్పోయ్= పాడుచును బోయి, పిళ్ళైగళ్= నోముకు రాదగిన బాలికలు, ఎల్లారుమ్= అందఱును, పావైక్కళమ్= సంకేతస్థలమందు, పుక్కార్= ప్రవేశించినారు, వెళ్ళి= శుక్రుఁడు, ఎழுన్దు= ఆకాశమధ్యమందుఁ బ్రవేశించెను, వియాழమ్= బృహస్పతి, ఉఱఙ్గిర్రు= అస్తమించెను, పుళ్ళుమ్= పక్షులును, శిలుమ్బినకాణ్= ధ్వనిచేయుచున్నవి, పోతరిక్కణ్ణినాయ్= తామరపుష్పములో నుండు భ్రమరసదృశమైన నేత్రములుగలదానా, కుళ్ళక్కుళిర= మిక్కిలి శీతలము గలుగునట్లుగా, కుడైన్దు= అవగాహించి, నీరాడాదే= తీర్థమాడక, పళ్ళి= పడక యందు, కిడత్తియో= పడుకొన్నావో, పావాయ్= చిన్న దానా, నీ= నీవు, నన్నాళాల్= మంచిదినమందు, కళ్ళమ్= దొంగతనమును, తవిర్న్దు= విడాచి, కలన్దు= మాతోడఁగలిసికొన వలయును.

తా. పుష్పములో నుండు భ్రమరసదృశమైన నేత్రసౌందర్యము గలదానా! బకాసురుని యొక్కనోరు చీల్చినవారు నైన చక్రవర్తి తిరుమగనారుయొక్క వీరచరితమును (నోముకురాదగిన బాలికలందఱును) బాడుచుఁబోయి సంకేతస్థలమందుఁ బ్రవేశించిరి. బృహస్పతి యస్తమించెను. పక్షులు

ద్వనిచేయుచున్నవి గాన ఓచిన్నదానా ! నీవు మంచిదినమునందు దొంగతనమును మాని మాతో యాడుకొని కృష్ణునియొక్క అనుభావవిశ్లేషము వలనc గల్గిన తాపమారుట కొరకు మిక్కిలి శీతలమగునట్లు అవగాహించి తీర్థమాడక పడకయందే పడుకొన్నావదేమి యని గోదాదేవిగారొక గోపబాలికను పిలుచుచున్నారు.

అవ. 14వ పాట్టు ఈ కార్యములకు సహకారియై నేనే యందఱిని వచ్చి లేపెదనని చెప్పి నిద్రించుచుండు నొకతెను లేపుచున్నారు.

ఉఙ్గళ్ పుழైక్కడైత్తోట్టత్తువావియుళ్
శెఙ్గழுనీర్వాయ్ నెగిழ్న్దాంబల్ వాయ్కూమ్బినగాణ్
శెఙ్గల్పొడిక్కూఱై వెణ్బల్ తవత్తవర్
తఙ్గళ్ తిరుక్కోయిల్ శఙ్గిడువాన్ పోగిన్ఱార్
ఎఙ్గళై మున్న మెழுప్పువాన్ వాయ్పేశుమ్
నఙ్గాయ్! ఎழுన్దిరాయ్! నాణాదాయ్! నావుడైయాయ్!
శఙ్గొడు శక్కర మేన్దుమ్ తడక్కైయన్
పఙ్గయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్. **14**

టీ. ఉఙ్గళ్= మీయొక్క, పుழై క్కడైత్తోటత్తు= పెరటితోటయందు, వావియుళ్= బావిలోపలను, శెఙ్గழுనీర్= ప్లాకలువలు, వాయ్నెకిழ்న్దు= వికసించి, ఆమ్బల్= నీలోత్పలములు, వాయ్కూమ్బినకాణ్= ముకుళించుకొన్నవి, శెఙ్గల్పొడి= కావిరాయిపొడిలో నుతికిన, కూఱై= వస్త్రములుగలవారును, వెణ్= తెల్లని పల్= దంతములుగలవారును, తవత్తవర్= తపోవేషమును దాల్చిన శివద్విజులు, తఙ్గళ్= తమయొక్క, తిరుక్కోయిల్= ఆలయమందు, శఙ్గిడువాన్= కుచ్చికోలనియెడు బీగముచే

దలుపు తెరిచెడు నిమిత్తమై, పోకిన్ఱార్= పోవుచున్నారు, శఙ్గొడు= శంఖముతోడ, శక్కరమ్= చక్రమును, ఏన్దుమ్= దారించిన, తడక్కైయన్= విశాలమైన శ్రీహస్తములు గలవాడును, పఙ్గయమ్= పద్మములవంటి, కణ్ణానై= నేత్రములు గలవాడునునైన సర్వేశ్వరుని, పాడ= అనుసంధించుటకొరకు, మున్నమ్= ముందుగావచ్చి, ఎఙ్గళై= మమ్ము, ఎழுప్పువాన్= లేపునట్లు, వాయ్పేశుమ్= వాగ్దత్తముచేసిన, నఙ్గాయ్= పూర్ణురాలా, నాణాతాయ్= లజ్జలేనిదానా, నావుడైయాయ్= చమత్కారపుమాటలు గలదానా, ఎழுన్దిరాయ్= లేచిరమ్మ.

తా. మమ్ములు ముందుగావచ్చి లేపుట కొరకు వాగ్దత్తము చేసిన యో లజ్జలేనిదానా ! మీయొక్క పెరటితోటబావియందు ప్లాకలువలు వికసించినవి, నీలోత్పలములు ముకుళించినవి, కావివస్త్రములును, తెల్లని దంతములునుగల తపోవేషమును దాల్చిన శివద్విజులు తమతమ యాలయములందు కుచ్చికోలనియెడు బీగముతో తలుపు తెరచెడు నిమిత్తమై పోవుచున్నారు. ఓచమత్కారపు మాటలుకల్గిన పూర్ణురాలా! శంఖముతోడ చక్రమును దారించుకొని, విశాలమైన శ్రీహస్తములు గలవాడును, పద్మములవంటి నేత్రములు గలవాడునునైన సర్వేశ్వరుని తిరునామ మనుసంధించుటకొరకు లేచి రావమ్మయని యొక గోపబాలికను గోదాదేవిగారు పిలుచుచున్నారు.

అవ. 15వ పాట్టు, గోపిక (మారు)లు గోష్ఠినంతయు సేవింప వలెననియుండు నొకతెను లేపుచున్నారు.

ఎల్లే! ఇళఙ్గిళియే! ఇన్నముఱఙ్గుదియో
శిల్లెన్ఱழைయేన్మిన్ నఙ్గైమీర్! పోదరుగిన్ఱేన్

వల్లై ఉన్ కట్టురైగళ్, పణ్డేయున్ వాయఱిదుమ్
వల్లీర్గళ్ నీఙ్గళే, నానేదానాయిడుగ
ఒల్లై నీపోదాయ్ ! ఉనక్కెన్న వేఱుడైయై*
ఎల్లారుమ్ పోన్దారో పోన్దార్ పోన్దెణ్ణిక్కొళ్
వల్లానైకొన్ఱానై మాఱ్ఱారై మాఱ్ఱఴిక్క
వల్లానై మాయనై ప్పాడేలో రెమ్బావాయ్. **15**

టీ. ఎల్లే= ఏమాశ్చర్యము, ఇళమ్= లేతయైన, కిళియే= చిలుకవంటిదానా, ఇన్నమ్= ఇంక, ఉఱఙ్గుదియో= నిద్రపోవుచున్నావా, శిల్లెన్ఱు= చిల్లుమని, అఴైయేల్మిన్= పిలువకండు, నఙ్గైమీర్= పూర్ణులారా, పోదరుకిన్ఱేన్= వచ్చుచున్నాను, వల్లై= సామర్థ్యముగలదానా, పండే= పూర్వమే, ఉన్= నీయొక్క, కట్టురైగళ్= కట్టువార్తలను, ఉన్= నీయొక్క, వాయ్= నోరును, అఱితుమ్= పలుకుదుము, వల్లీర్గళ్= సామర్థ్యముగలవారు, నీఙ్గళే= మీరే, నానేతాన్= నేనే, ఆయిడుగ= కానిండు, ఒల్లై= శీఘ్రముగా, నీ= నీవు, పోతాయ్= బయలుదేరుము, ఉనక్కు= నీకు, ఎన్న= ఏమి, వేఱుడైయై= వేరేప్రయోజనము, వల్= బలిష్ఠమైన, ఆనై= ఏనుఁగను, కొన్ఱానై= సంహరించినవాడును, మాఱ్ఱారై= శత్రువులయొక్క, మాఱ్ఱు= అతిశయమును, అఴిక్క= నశింపఁజేయుటకు, వల్లానై= సమర్థుడైన, మాయనై= ఆశ్చర్యగుణచేష్టితములుగల సర్వేశ్వరుని, పాడ= పాడుటకొఱకు, ఎల్లారుమ్= అందఱును, పోన్దారో= వచ్చినారో, పోన్దార్= వచ్చినారు, పోన్దు= వచ్చి, ఎణ్ణిక్కొళ్= లెక్కపెట్టుకొనుము.

తా. లేతచిలుకవంటి పలుకులుగలదానా! ఏమాశ్చర్యము! ఇంకా నిద్రపోవుచున్నావా యని యొక గోపబాలికను ఆండా ళడుగఁగా, నందుకా

బాలిక ఓపూర్ణులారా యని సంబోధించి, మీరు చిల్లుమని పిలువవద్దు నేను వచ్చుచున్నాననుట విని, సమర్థురాలా! నీ యొక్క కట్టువార్తలను నీ నోరును మేము పూర్వమే యెఱుగుదుము. మమ్ముల వినాగా నీ కితరప్రయోజనం బేమియనిన, నా గోపబాలిక, సమర్థులు మీ రే యగుదురు గాకయని నుడివి, వెండియు నేనే కానిమ్మని సమ్మతించి, బలముగల కువలయాపీడమను యేనుగును సంహరించినవాడును, శత్రువులయొక్క యతిశయమును నశింపజేయుటకు సమర్థుడును, ఆశ్చర్యగుణచేష్టితములు గలవాడునైన సర్వేశ్వరుని పాడుటకొఱకు రాదగిన వారందఱు వచ్చినారో యనిన వచ్చియున్నారు. నీవు కావలయునేని వచ్చి లెక్క పెట్టుకొనుము. నీవు శీఘ్రముగా బయలుదేరి రావమ్మా యని పిలుచుచున్నారు.

అవ. 16వ పాట్టు, క్రింది పదిపాశురములచే ముందులేచినవారు నిద్రించుచుండువారిని లేపగా అందఱును గూడి నందగోపుల తిరుమాళిగెకు పోయి కోవెలసంరక్షకునిన్ని ద్వారపాలకులను లేపుచున్నారు.

నాయగ నాయ్నిన్ఱ నన్దగోపనుడైయ
కోయిల్ కాప్పానే కొడిత్తోన్ఱుమ్తోరణ
వాశల్ కాప్పానే మణిక్కతవమ్తాళ్ తిఱవాయ్
ఆయర్ శిఱుమియరోముక్కు, అఱైపఱై
మాయన్మణివణ్ణన్నెన్నలే వాయ్నేర్న్దాన్
తూయోమాయ్ వన్దోమ్ తుయిలెఴప్పాడువాన్ ,
వాయాల్ మున్నమున్నం మాఱ్ఱాదే అమ్మా! నీ,
నేశనిలైక్కదవమ్ నీక్కేలోరెమ్బావాయ్. **16**

టీ. నాయగనాయ్‌నిన్ఱ= నాయకుఁడైయున్న, నన్దగోపనుడైయ, నన్దగోపునియొక్క, కోయిల్= తిరుమాళిగెను, కాప్పానే= కావలి కాచియుండెడు క్షేత్రపాలకుఁడా, కొడి= ధ్వజములు చేతను, తోరణ= మకర తోరణములుచే తను తోన్ఱుమ్= ప్రకాశించుచుండెడు. వాశల్= గోపురద్వారమును, కాప్పానే= కావలి కాచియుండెడు ద్వారపాలకుఁడా, మణిక్కదవమ్= మణిమయకవాటముయొక్క, తాళ్= గడెను, తిఱవాయ్= తీయుమా, ఆయర్= గొల్లలయొక్క శిఱుమియరోముక్కు= చిన్న బాలలమైన మాకు, అఱై= శబ్దింపఁదగిన, పఱై= వాద్యవిశేషమును, మాయన్= ఆశ్చర్యగుణచేష్టలుగల, మణివణ్ణన్= నీలమాణిక్యవర్ణుఁడైన సర్వేశ్వరుఁడు, నెన్నలే= నిన్ననే, వాయ్‌నేర్‌న్దాన్= వాగ్దత్తము చేసినాఁడు, తుయిలెழ= నిద్రలోనుండలేచునట్లు, పాడువాన్= తిరుప్పళ్లియెழుచ్చి పాడుటకొఱకు, తూయోమాయ్= పరిశుద్ధులమై, వన్దోమ్= వచ్చినాము, వాయాల్= నోటిచేత, మున్నమున్నమ్= మొదలుమొదలు, మాற்றாతే= అడ్డగింపక, అమ్మా=స్వామీ, నీ= నీవే, నేశనిలైక్కదవమ్= చేరి పొందికతోనున్న తలుపును, నీక్కు= తెరువుము.

తా. ప్రభువైయున్న నన్దగోపుని తిరుమాళిగెను కావలి కాచియున్న క్షేత్రపాలకుఁడా తలుపుతియ్యుమా యనియును, ధ్వజములు చేతను మకరతోరణములు చేతను బ్రకాశించుచుండెడు గోపురద్వారమును కావలి కాచియున్న ద్వారపాలకుఁడా మణిమయమై యొప్పుచున్న కవాటముయొక్క గడెను తెరువుమాయనియును చెప్పగా, వారు తలుపు తెరవమనిన పని యేమనిన: గోపబాలికలైన మాకు శబ్దించదగిన వాద్యవిశేషము నొసగునట్లు ఆశ్చర్యగుణచేష్టలుగల నీలమాణిక్యవర్ణుఁడైన సర్వేశ్వరుఁడు నిన్నటిదినమే

వాగ్దత్తము చేసినాఁడు. మేము అనన్యప్రయోజనముచే పరిశుద్ధులమై నిద్రలోనున్న కృష్ణుడు లేచునట్లు తిరుప్పళ్ళియెழుచ్చిని పాడుటకొఱకు వచ్చినవారము గావున నోటిచే ముందుముందుగా ఆటంకము చెప్పక, చేరి పొందికతోనున్న తలుపును స్వామీ నీవే తెరవమలయునని ఆండాళు గోపబాలికలు తోడంగూడా శ్రీకృష్ణుని సన్నిధిలకింజని ప్రార్థించుచున్నారు.

అవ. 17వ పాట్టు, తలుపులను దొలచి, వీరిని లోపలికివిడువగా శ్రీనందగోపాలురు మొదలుగువారిని లేపుచున్నారు.

అమ్బరమే! తణ్ణీరే ! శోఱే! అఱమ్‌శెయ్యుమ్
ఎమ్బెరుమాన్! నన్దగోపాలా! ఎழுన్దిరాయ్
కొమ్బనార్కెల్లామ్ కొழுన్దే! కులవిళక్కే!
ఎమ్బెరుమాట్టి! అశోదాయ్! అఱివుఱాయ్
అమ్బర మూడఱుత్తోజ్గి యులగళన్ద
ఉమ్బర్ కోమానే! ఉఱజ్గా దెழுన్దిరాయ్
శెమ్‌పొఱ్కழలడి చ్చెల్వా! బలదేవా !
ఉమ్బియుమ్ నీయు ములజ్గేలో రెమ్బావాయ్. **17**

టీ. అమ్బరమే = వస్త్రమును తణ్ణీరే= చల్లనితీర్థమును, శోఱే= అన్నమును, అఱమ్= ధర్మబుద్ధిచేత, శెయ్యుమ్= కృపచేయుచుండెడు, ఎమ్= మాకు, పెరుమాన్= స్వామియైన, నన్దగోపాలా= నన్దగోపాలుఁడా, ఎழுన్దిరాయ్= లేవుము, కొమ్బనార్కెల్లామ్= స్త్రీలు కందరికిని, కొழுన్దే= శిరస్థానముగాఁ బుట్టినదానా, కుల= గోపకులమునకు, విళక్కే= మంగళదీపమైనదానా, ఎమ్= మాకు, పెరుమాట్టి= స్వామినియు నైన, అశోదాయ్= యశోదాదేవి, అఱివుఱాయ్= తెలిసిగొనుము, అమ్బరమ్=

ఆకాశముయొక్క, ఊడు= మద్యప్రదేశమును, అూిత్తు= బోదించుకొని, ఓఙ్గి= ఉన్నతముగాఁ బెరిగి, ఊుగు= లోకమూును, అళన్ద= కొలిచిన, ఉమ్బర్= నిత్యసూరూుకు, కోమానే= ప్రబూువైనవాఁడా, ఊుఙ్గాదు= నిద్రనువదలి, ఎఋున్దిరాయ్= లేవుమా, శెమ్=స్పృహణీయమైన, పొఱ్ఱుల్= బంగారపు అందెూు, అడూ= పాదమూుయఁదుగూ, శెల్వా= సంపదతోఁ గూడాుయున్న, బూదేవా= ఓ బూరామస్వామీా, ఉమ్బియమ్= నీతమ్ముడును, నీయుమ్= నీవును, ఊుఙ్గేల్= నిద్రపోవక లేవవూుయును.

తా. వస్త్రమూును, చ్లని దాహతీర్థమును, అన్నమును, మిక్కిలి యౌదార్యముతో దార్మముచేయుచుండెడూ మాకు స్వామియైన నందగోపాుడా! నిద్రలోనుండూ లేవుమా యనియు స్త్రీూ కందాకికిని శిరస్థూనముగాను, మా యొక్క కూుమునకు మంగళదీపముగాను, మాకు స్వామినియును నై నయశోదాదేవీ ! నీవు తెలిసికొనుమా యనియు ఆకాశముయొక్క మద్యప్రదేశమును బోదించుకొని, ఉన్నతముగాఁ బెరిగి లోకమంతయు తిరువడూుగళుతోఁగొలిచి నిత్యసూరూుకుఁ బ్రబూువైనవాఁడా నిద్రను వదలి లేచియుండుమా యనియు, బంగారపు అందెూు పాదమూుందు గలిగి, సంపద్విబూవముతోఁ గూడాుయున్న బూరామ స్వామీ! నీకనుజులైన వారును నీవును లేచి మామొూనాలింప వూుయునని యాండాళమ్మగారు గోపబాలికూ తోడంగూడూ క్రమక్రమముగా లేపుచున్నారు.

అవ. 18వ పాట్టు, నంద, యశోద, శ్రీకృష్ణ, బూరామూును లేపియును శ్రీకణ్ణపిరాను లేవకుండుటం జేసి తమకు పురుషకారబూూతురాూగు నప్పిన్న పిరాట్టిని లేపుచున్నారు.

ఉన్దు మదకళి*ఱ్ఱ*నోడాద తోళ్ వలియన్
నన్దగోపాున్ మరుమగళే ! నప్పిన్నాయ్ !
కన్దమ్‌కమ*ఴ*ుమ్ కు*ఴ*లీ ! కడైతిూవాయ్
వన్దెఙ్గుమ్‌కో*ఴ*ి య*ఴై*త్తనకాణ్ మాదవి
ప్పన్దల్ మేల్ పల్‌కాల్ కుయిలినఙ్గళ్ కూవినగాణ్
పన్దార్ విరలి ! ఉన్ మైత్తునన్ పేర్ పాుడ,
చ్చెన్దామరైక్కైయాల్ శీరార్ వళై యొలిప్ప,
వన్దు తిూవాయ్ మగి*ఴ*్న్దేలో రెమ్బావాయ్. 18

టీ. ఉన్దు= స్రవించుచుండెడు, మద= మదముగూ, కళి*ఱ్ఱన్*= ఏనుఁగువంటిబూముగూవారును, ఓడాద=శత్రువూుకు వెనుకలీయని, వలియన్= బూుజబూముగూ వారునునైన, నన్దగోపాున్= నందగోపాునియొక్క, మరుమగళే= కోడలా, నప్పిన్నాయ్= నప్పిన్నపిరాట్టీ, కన్దమ్= నుగందాముచేత, కమఴుమ్= పరిమళించుచున్న, కుఴలీ= కొప్పుకలిగిన యమ్మగారా, కడై= గడెను, తిూవాయ్= తెూువుము, ఎఙ్గుమ్= సర్వదిక్కూుయందును, కోఴి= కోళ్లు, వన్దు= వచ్చి అఴైత్తనగాణ్= కూుయుచున్నవి, మాదవిప్పన్దల్ మేల్= కూుక్కత్తిపందలిమీాదను, పల్‌కాల్= వూుమాూు, కుయిల్= కోకిూు యొక్క, ఇనఙ్గళ్= సమూహమూు, కూవినగాణ్= కూుయుచున్నవి, ఉన్= నీయొక్క, మైత్తునన్= బావయైన కృష్ణునియొక్క, పేర్= తిరునామమును, పాుడ= అనుసందూుంచుటకొూకు, శెన్దామరై క్కైయాల్= ఎఱ్ఱదామరూువంటి శ్రీహస్తముచేతను, శీర్= సంపదచేతను, ఆర్= పూర్ణమైన, వళై= కంకణమూు, ఒలిప్ప= ద్వని చేయునట్లు, మగిఴ్న్దు= సంతోషించి, వన్దు= వచ్చి, తిూవాయ్= తూుపు తెూువుము.

తా. ఆండాళమ్మగారు ముందు పాశురంబున నందగోపాలుని తిరుమాళిగెకు వేంచేసి అక్కడనున్న వారిని లేవునట్టి క్రమమిట్లు గాదని తలంచి శ్రీకృష్ణుని కత్యంత ప్రియురాలును, దమకుఁబురుషకారిణియునైన నప్పిన్నప్పిరాట్టిని ముందుఁ బెట్టుకొనిపోయి లేపుటయే ఉచితమని తలంచి, మదమును స్రవించుచుండెడు యేనుఁగులు గలవారును, మఱియు నేనుంగులను త్రోయునట్టి బలము గలవారును, దన కెదురులేని బాహుబలము గలవారునునైన నందగోపాలునియొక్క కోడలాయనియు, సుగంధములచే మిక్కిలి పరిమళించుచున్న కొప్పుగలిగిన యో నప్పిన్నైపిరాట్టి! యని సంబోధించిలేపఁగా, ఆమె తెల్లవాఱినందుకు దృష్టాంత మేమనిన కోళ్లు సర్వదిక్కులయందును గూయుచున్న వనియు బండలుగురిగింజపందిలి మీఁదను గోకిలసమూహములు పలుమారు కూయుచున్నవనియు, బంతిచే నమరియున్న వేళ్లు గలిగిన యమ్మగారా! నీబావయగు కృష్ణుని తిరునామమును బాడుటకొఱకు సంపదచే మిక్కిలి యొప్పుచున్న యెఱ్ఱదామరలవంటి శ్రీహస్తమునందున్న కంకణములు ధ్వనిచేయునట్లు సంతోషించుచువచ్చి తెలుపుమా యని ప్రార్థించుచున్నారు.

అవ. 19వ పాట్టు, నప్పిన్నపిరాట్టి తలుపు తెఱవరాఁగా, మనవారికి ఈమె ముందుపడగూడదని లేవనీయకున్న శ్రీకృష్ణుని లేపగా అతడు మాఱు మాటాడకుండగ, శ్రీకృష్ణుని లేపుమని మరల నప్పిన్నపిరాట్టిని లేపుచున్నారు.

కుత్తువిళ క్కెరియ, క్కోట్టుక్కాల్కట్టిన్మేల్
మెత్తెన్ఱ పఞ్జశయనత్తిన్మేలేఱి
కొత్తలర్ పూఙ్గుழల్ నప్పిన్నై కొఙ్గైమేల్
వైత్తుక్కిడన్ద మలర్ మార్పా ! వాయ్ తిఱవాయ్

మైత్తడఙ్గణ్ణినాయ్ ! నీయున్మణాళనై
ఎత్తనై పోదుమ్ తుయిలెழ వొట్టాయ్గాణ్
ఎత్తనై యేలుమ్ పిరివాற்ற కిల్లాయాల్
తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్. **19**

కుత్తువిళక్కు= స్తంభదీపము, ఎరియ= ప్రకాశించుచుండగా, కోట్టుక్కాల్= దంతపుకాళ్లుగల, కట్టిన్మేల్= మంచముమీదను, మెత్తెన్ఱ= మృదువైన, పఞ్జశయనత్తిన్= సౌందర్యము–శైత్యము–మార్దవము–ధావళ్యము– పరిమళముగలపడకయొక్క, మేల్= మీదను, ఏఱి= ఎక్కిన, పూమ్= పుష్పములయొక్క, కొత్తు= గుత్తులు, అలర్= వికసింపఁబడిన, కుழల్= కొప్పుగల, నప్పిన్నైపిరాట్టియొక్క, కొఙ్గై= స్తనములను, మేల్వైత్తు= తనవక్షస్థలముపై నుంచుకొని, కిడన్ద= శయనించుకొనియున్న, మలర్మార్పా= వక్షస్థలముగల సర్వేశ్వరుఁడా, వాయ్= తిరువాక్కును, తిఱవాయ్= తెఱచియొకవార్తచెప్పుమా, మై= కాటుకచే నలంకరింపఁబడిన, తడమ్కణ్ణినాయ్= విశాలమయిన నేత్రములుగల నప్పిన్నైపిరాట్టీ,నీ= నీవు, ఉన్ మణాళనై= నీ వెనిమిటిని, ఎత్తనై పోతుమ్= ఒక క్షణకాలమైనను, తుయిల్= నిద్రలోనుండి, ఎழ= లేచునట్లుగా, ఒట్టాయ్ కాణ్= సమ్మతింపవుగదా, ఎత్తనైయేలుమ్= ఎంతమాత్రమున్ను, పిరివు= విశ్లేషమును, ఆற்றకిల్లాయాల్= సహింపనిదాన వైతివేని, అదినీకు, తత్తువమన్ఱు= స్వరూపముగాదు, తకవు అన్ఱు= ధర్మము కాదు.

తా. బంగారపుస్తంభములయందు దీపము ప్రకాశించుచుండగా, దంతపుకాళ్లు గలమంచముమీదను, సౌందర్యము శైత్యము మార్దవము ధావళ్యము పరిమళము అనంబడు నైదుగుణంబులుగల మృదువైన

పడకమీదనెక్కి పుష్పగొత్తులు వికసింపఁదగిన కొప్పుగల నప్పిన్నైపిరాట్టియొక్క స్తనములను మీఁదనుంచుకొని లేక స్తనములపైని తన్ను అమర్చుకొని శయనించుకొనియున్న విశాలవక్షస్థలముగలిగినస్వామీ, దేవరవారు తిరువాక్కు తెలుచిమాతో నొకవార్త చెప్పమాయనిన నందుక వకాశమివ్వకున్న నప్పినైపిరాట్టినిం జూచి, కాటుకచేత నలంకరింపఁబడిన నేత్రములుగలయో నప్పిన్నైపిరాట్టి, నీవు నీభర్తను యెుకక్షణకాలమయినను నిద్రలోనుండిలేచునట్లు సమ్మతింపవుగదా ఏవిధముచేతనైనను శ్రీకృష్ణుని యెడబాయుటకు సహింపని దానవైనట్టయితే అదినీకు స్వరూపముగాదు, ధర్మముగాదని హితవానతిచ్చుచున్నారు.

అవ. 20వ పాట్టు, శ్రీకృష్ణునికిని మాకు నాధారమగు నీవుమమ్ము స్నానము చేయింపుమని శ్రీకృష్ణనీళాదేవులను లేపుచున్నారు.

ముప్పత్తుమూవర్ అమరర్కు మున్శెన్ఱు,
కప్పమ్తవిర్కుమ్ కలియే ! తుయిలెழாయ్
శెప్పముడైయాయ్ ! తిఱలుడైయాయ్ ! శెౙ్ౙార్కు
వెప్పఙ్గొడుక్కుమ్ విమలా! తుయిలెழாయ్
శెప్పన్న మెన్ములై చ్చెవ్వాయ్చ్చిఱుమరుఙ్గుల్
నప్పిన్నై నఙ్గాయ్ ! తిరువే ! తుయిలెழாయ్
ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై
ఇప్పోతే యెమ్మై నీరాట్టేలో రెమ్బావాయ్. 20

టీ. ముప్పత్తుమూవర్= ముప్పదిమూడు అమరర్కు= దేవతలకు, మున్= ముందుగా, శెన్ఱు= పోయి, కప్పమ్= వణకును, తవిర్కుమ్= పోగొట్టునట్టి, కలియే= బలముగలవాఁడా, తుయిలెழாయ్= నిద్రమేల్కొనుము,

శెప్పముడైయాయ్= త్రికరణశుద్ధిగలవాఁడా, తిఱలుడై యాయ్= పరులను దిరస్కరించునట్టి సామర్థ్యముగలవాఁడా, శెౙ్ౙార్కు= ఆశ్రితవిరోధులకు, వెప్పమ్= తాపమును, కొడుక్కుమ్= ఇచ్చుచున్నట్టి, విమలా= నిర్మలుడా, తుయిలెழாయ్= నిద్రమేల్కొనుము, శెప్పు= బరిణలతో, అన్న= సమానమయిన, మెన్= మృదువైన, ములై= తిరుములైత్తడములను, శెవ్వాయ్= ఎఱ్ఱగానుండు నధరోష్ఠములను, చిఱుమరుఙ్గల్= సూక్ష్మమైనమధ్య ప్రదేశమునుగల, నప్పిన్నై= నప్పిన్నై యనుపేరుగల, నఙ్గాయ్= పూర్ణురాలా, తిరువే= ఓమహాలక్ష్మీ, తుయిలెழாయ్= నిద్రమేల్కొనుము, ఉక్కముమ్= ఆలవట్టమును, తట్టొళియుమ్= కంచుతోఁ జేయబడిన యద్దమును, తన్దు= ఒసఁగి, ఉన్మణాళనై= నీపెనిమిటిని, ఎమ్మై= మమ్ములను, ఇప్పోతే= ఇప్పుడే, నీరాట్టు= తీర్థమాడింపుము.

తా. ముప్పది మూఁడు కోట్ల దేవతలకు సంభవించెడు నాపదలకు ముందుగాఁ బోయి వారియొక్క వణకును బోఁగొట్టునట్టి బలముగలవాఁడా, నిద్రమేలుకొనుమా! యనియును, మనోవాక్కాయంబు లేకీభవించియుండునట్టి ఆర్జవగుణముగలవాడా ! ఎదురులేని సామర్థ్యంబు గలవాఁడా, ఆశ్రితవిరోధులకుఁ దాపజ్వరమును గలుగఁజేయునట్టి నిర్మలుడా, నిద్రలోనుండి లేవుమా యనియును హలుమారు బలుకరించగాఁ బ్రత్యుత్తర మేమియు నివ్వకుండిన, నిక పిరాట్టిమాననే కార్యముఁ జేసికొనవలయుననితలంచి), బరణలతో సమానమయి మృదువైన తిరుములైత్తడములను, ఎఱ్ఱని అధరోష్టములను సూక్ష్మమయిన నడుమును గలదియగు నప్పిన్నై యను తిరునామముగల యోపూర్ణురాలా,! ఓమహాలక్ష్మీ నీవు నిద్రమేలుకొనుమా యని స్తుతించి, ముందుగా మాకు నాలవట్టమును

(విసనకఱ్ఱ) గంచుతట్టతోఁ జేయఁబడిన యద్దమును నొసఁగి యిప్పుడే మమ్ములను నీపెనిమిటితోఁ గూడ, దీర్ఘమాడించి సుఖింపఁజేయుమాయని ప్రార్థించుచున్నారు.

అవ. 21వ పాటు, నీళాదేవియు నేనును మీలో నొక్క తెనే గదా అందరమును గూడి కృష్ణుని ప్రార్థింతము అని వాని యొక్క గుణానుసంధానముతో లేపుచున్నారు.

ఏఱ్ఱకలఙ్గళెదిర్ పొఙ్గి మీదళిప్ప,
మాఱ్ఱాదేపాల్ శొరియుమ్వళ్ళల్ పెరుమ్బశుక్కళ్,
ఆఱ్ఱపడైత్తాన్ మగనే! అఱివుఱాయ్
ఊఱ్ఱముడైయాయ్ ! పెరియాయ్! ఉలగినిల్
తోఱ్ఱమాయ్ నిన్ఱశుడరే! తుయిలెழாయ్
మాఱ్ఱారునక్కు వలితులైన్దున్ వాశఱ్కణ్
ఆఱ్ఱాదువన్దున్నడిపణియు మాపోలే
పోఱ్ఱియామ్వన్దోమ్ పుగழ்న్దేలోరెమ్బావాయ్. 21

టీ. ఏఱ్ఱకలఙ్గళ్= పెట్టినబిందములు, ఎదిర్పొఙ్గి= ఎదురుగా పొంగి, మీదళిప్ప= పైన జారేటట్టు, మాఱ్ఱాదే= ఎడతెగక, పాల్= క్షీరమును, శొరియుమ్= స్రవించునట్టి, వళ్ళల్= ఔదార్యముగల, పెరుమ్= గొప్పవైన, పశుక్కళ్= పశువులు, ఆఱ్ఱ= సమృద్ధిగా, పడైత్తాన్= సంపాదించిన నందగోపునియొక్క, మగనే= పుత్రుఁడా, అఱివుఱాయ్= మేలుకొనుము, ఊఱ్ఱముడైయాయ్= ఊనికగలదాఁనా, పెరియాయ్= గొప్పవాఁడా, ఉలగినిల్= లోకమందు, తోఱ్ఱమాయ్నిన్ఱ= చక్షుర్విషయియైయవతరించిన, శుడరే= తేజోరూపుఁడా, తుయిలెழாయ్= నిద్రలోనుండి లేవవలయును, ఉనక్కు= నీకు, మాఱ్ఱార్= శత్రువులు, వలి=బలమును, తొలైన్దు= పోఁగొట్టుకొని, ఉన్= నీయొక్క, వాశఱ్కణ్= వాకిలియందు, ఆఱ్ఱాదు= సహింపజాలక, వన్దు= వచ్చి, ఉన్నడి= నీ యొక్క తిరువడిగళును, పణియుమాపోలే= ఆశ్రయించునటువలెనే, యామ్= మేమును, పుగழ்న్దు= నీయొక్క కల్యాణగుణములను గీర్తించి పోఱ్ఱి= మంగళాశాసనము చేయుచు, వన్దోమ్= వచ్చియున్నాము.

తా. పెట్టినబిందములన్నియు నిండి జారునట్టుగా క్షీరమును తనంతటనే స్రవించునట్టి యౌదార్యము గల గొప్ప పశువులను సమృద్ధిగాఁ గలిగి యున్న నందగోపునిపుత్రుఁడా! మేలుకొనుమా! యనియు, వేదమందు నూర్జితముగా ప్రతిపాదింపబడ్డ గొప్పవాఁడా! లోకమందు చక్షుర్విషయమై యవతరించిన తేజోరూపుఁడా నిద్రలోనుండి లేవమా యనియు, నీకుశత్రువులు ఎదురుగా నిల్వలేక ఓడి సహింపఁజాలక తిరుగా సన్నిధికివచ్చి నీ తిరువడిగళ నాశ్రయించువారివలెనే మేమును నీయొక్క కల్యాణగుణములను గీర్తించుచు మంగళాశాసనముచేయు నిమిత్తమై వచ్చినా మని గోదా దేవిగారు నప్పిన్నై ప్పిరాట్టిని కూడా తమగోష్ఠిలో జేర్చుకొనినవారై శ్రీకృష్ణునిసన్నిధియందు విన్నపము చేయుచున్నారు.

అవ. 22వ పాటు, క్రింది తమ యభిమానశూన్యతను జెప్పి యిందు వానికే శేషభూతులము అనుచున్నారు.

అఙ్గణ్ మాఞాలత్తరశ రభిమాన
పఙ్గమాయ్ వన్దు, నిన్ పళ్ళిక్కట్టిఱ్కీழే
శఙ్గమిరుప్పార్పోల్ వన్దు తలై ప్పెయ్దోమ్,
కిఙ్గిణివాయ్చ్చెయ్ద తామరైప్పూప్పోలే

శెఙ్గణ్ శిఱిచ్చిఱిదే యెమ్మేల్ విழியావో
తిఙ్గళుమాదిత్తియను మెழுన్దాప్పోల్
అఙ్గణిరణ్డుఙ్గొణ్డెఙ్గళ్ మేల్ నోక్కుదియేల్
ఎఙ్గళ్ మేల్చాపమిழிన్దేలో రెమ్బావాయ్. 22

టీ. అఙ్గణ్= సుందరప్రదేశములుగల, మా= మహా, ఞాలత్తు= పృథివియందు, అరశర్= రాజులు, అబిమానబఙ్గమాయ్= అభిమానశూన్యులై, వన్దు= వచ్చి, నిన్= దేవరవారియొక్క, పళ్ళిక్కట్టిల్= మంచముయొక్క, కీழ்ழே= క్రిందను, శఙ్గమ్= గుంపులుగా, ఇరుప్పార్పోల్= ఉండువారివలె, వన్దు= వచ్చి, తలైప్పెయ్దోమ్= చేరితిమి, కిఙ్గిణివాయ్శెయ్ద= చిన్న గజ్జెలయొక్క నోళ్ళవలె వికసించిన, తామరైప్పూప్పోలే= తామరపుష్పమువలె, శెఙ్గణ్= ఎఱ్ఱగానుండెడు నేత్రములు, శిఱిచ్చిఱితే= మిక్కిలికొంచెముగా నైనను, ఎమ్మేల్= మామీద, విழியావో= ప్రసరింపవు ఇదియేమి క్రౌర్యమో! ఎఙ్గళ్మేల్= మామీఁది, శాపమ్= పాపము, ఇழிన్దు= నశించునట్లు, తిఙ్గళుమ్= చంద్రుఁడును, ఆదిత్తియనుమ్= సూర్యుడును, ఎழுన్దాప్పోల్= ఉదయించినట్లున్న, అమ్= సుందరమయిన, కణ్= నేత్రములు, ఇరణ్డు= రెంటిని గొని, ఎఙ్గళ్ మేల్= మామీదను, నోక్కుది= కటాక్షింపుమా.

తా. ఓస్వామీ ! మహాపృథివియందున్న రాజులు అభిమానమును బోఁగొట్టుకొనినవారై వచ్చి, దేవరవారి సింహాసనము క్రిందను గుంపులు గూడియున్న వారివలె, మేమును మీ సన్నిధికివచ్చి చేరితిమిగాన చిన్నగజ్జెల నోళ్లవలె వికసించి, ఎఱ్ఱదామర పూవువలె నొప్పుచున్న నేత్రములు మిక్కిలి కొంచెముగానైనను మీమీదఁ బ్రసరింపఁజేయరాదా? మామీఁదిశాపము

తొలగిపోవును. చంద్రసూర్యులుదయించినట్లున్న నందమయిన నేత్రములు రెంటిచే మమ్ములఁ గటాక్షింపుమా యని శ్రీకృష్ణుని వేడుకొనుచున్నారు.

అవ. 23వ పాట్టు, ఈగోపికలను శాంతహులపగ కృపజేసి మాకార్యమును విచారింపవలయును అనుచున్నారు.

మారిమలైముழைఞ్జిల్ మన్ని క్కిడన్దులఙ్గుమ్
శీరియ శిఙ్గ మఱివుற்று త్తీవిழிత్తు
వేరి మయిర్పొఙ్గ వెప్పాడుమ్ పేర్న్దుదఱి
మూరి నిమిర్న్దు ముழఙ్గి ప్పురప్పట్టు
ప్పోదరుమాపోలే, నీ పూవైప్పూ వణ్ణా ఉన్
కోయిల్ని న్ఱిఙ్గనే పోన్దరుళి క్కోప్పుడైయ
శీరియ శిఙ్గా శనత్తిరున్దు యామ్వన్ద
కారియ మారాయ్న్దరుళేలో రెమ్బావాయ్. 23

టీ. మారి= వర్షాకాలమందు, మలై= పర్వతముయొక్క, ముழைఞ్జిల్= గుహయందు, మన్ని= అమరికగా, కిడన్దు= పడుకొని, ఉలఙ్గుమ్= నిద్రపోవుచున్న, శీరియ= వీరత్వముగల, శిఙ్గమ్= సింహము, అఱివుற்று= మేలుకొని, తీ= అగ్ని జ్వాలవలె, విழிత్తు= చూచి, వేరి= పరిమళముతోఁ గూడుకొనిన, మయిర్= మెడమీఁదనుండెడు రోమములు, పొఙ్గ= నిలుచునట్లుగా, ఎప్పాడుమ్= నాల్గుదిక్కుల యందును, పేర్న్దు= శరీరమును చాచి, ఉతఱి= దూళిని దులుపు కొని, మూరి= నీల్గి, నిమిర్న్దు= శరీరము ఒకటిగా సాగి, ముழఙ్గి= గర్జించి, పురప్పట్టు= బయలువెళ్ళి, పోదరుమాపోలే= వచ్చినటువలెనే,నీ= నీవు, పూవైప్పూ= నల్లఅవిశి పుష్పముయొక్క, వణ్ణా= తిరుమేని వర్ణముగలస్వామీ, ఉన్= నీయొక్క,

కోయిల్ నిన్ఱు= శయనగృహమునుండి, ఇఙ్గనే= యీమణిమంటపమునకు, పోన్దరుళి= వేంచేసి, కోప్పుడైయ= జయప్రదమయిన, శీరియ= శ్రేష్ఠమైన, శిఙ్గాశనత్తు= సింహాసనమందు, ఇరున్దు= కూర్చుండి, యామ్= మేము, వన్ద= వచ్చిన, కారియమ్= కార్యము, ఆరాయ్న్దు= విచారించి, అరుళ్= కృపజేయుము.

తా. అతసీ కుసుమమువలెనే నల్లని తిరుమేని కాంతి గలస్వామీ ! వర్షాకాలమందు పర్వతగుహ యందమరికగా పడుకొనిన సింహముమేల్కొని యగ్నిజ్వాలవంటి చూపులతో నలుదిక్కులు చూచుచు నవయవములను గదలించుకొని లెసుగా సాగి గర్జించి బయలు వెళ్ళివచ్చునటువలెనే నీవును నీ శయనగృహము నందుండి యీ మణిమంటపమునకు విజయముచేసి జయప్రదమైన దివ్యసింహాసనమందుఁ గూర్చుండి మేము వచ్చిన కార్యమును విచారించి కృపఁజేయుమా యని ప్రార్థించుచున్నారు.

అవ. 24వ పాట్టు, తాముకోరినరీతిగ కృపచేయగ చూచి విన్నపింప వలయునని యున్న కార్యమును మాని శయ్యనుండి వేంచేయుచుండుటను సేవించి ఆ నడకయొక్క చక్కఁదనమునకు మంగళాశాసనము చేయుచున్నారు.

అన్ఱివ్వులగ మళన్దాయ్! అడిపో*ఱ్ఱి*
శెన్ఱఙ్గుత్తెన్నిలఙ్గై శె*ఱ్ఱా*య్ ! తిఱల్ పో*ఱ్ఱి*
పొన్ఱచ్చగడ ముదైత్తాయ్ ! పుగ*ఴ్* పో*ఱ్ఱి*
కన్ఱుకుణిలా వెఱిన్దాయ్! క*ఴ*ల్ పో*ఱ్ఱి*

కున్ఱుకుడైయా వెడుత్తాయ్ ! కుణమ్పో*ఱ్ఱి*
వెన్ఱుపగై కెడుక్కుమ్ నిన్కైయిల్ వేల్పో*ఱ్ఱి*

ఎన్ఱెన్ఱున్ శేవగమే యేత్తిప్పఱైకొళ్వాన్
ఇన్ఱుయామ్ వన్దో మిరఙ్గేలో రెమ్బావాయ్. 24

టీ. అన్ఱు= వామనావతారకాలమందు (మహాబలివద్దకువామన మూర్తివై యాచింపఁ బోవునపుడు), ఇవ్వులగమ్= ఈలోకమును, అళన్దాయ్= కొలిచిన స్వామీ, అడి= మీపాదారవిందములు, పో*ఱ్ఱి*= మంగళంబై యుండుగాక, అఙ్గు= ఆస్థలమందు (రావణబాలవనమందు), శెన్ఱు= ప్రవేశించి, తెన్= సుందరమయిన, ఇలఙ్గై= లంకను, శె*ఱ్ఱా*య్= నశింపఁజేసినస్వామీ, తిఱల్= మీపరాక్రమము, పో*ఱ్ఱి*= మంగళంబై యుండుగాక, పొన్ఱ= నశించునట్లుగా.

శగడమ్= శకటాసురుని, ఉదైత్తాయ్= తిరువడిగళుచేఁదన్నిన స్వామీ, పుగ*ఴ్*= మీకీర్తి, పో*ఱ్ఱి*= మంగళంబై యుండుగాక, కన్ఱు= దూడరూపమైనచ్చిన వత్సాసురుని. కుణిలా= గొణిక్కువలెనే, ఎఱిన్దాయ్= ఎగరజిమ్మినస్వామీ, క*ఴ*ల్= మీతిరువడిగళు, పో*ఱ్ఱి*= మంగళంబై యుండుగాక, కున్ఱు= గోవర్ధన పర్వతమును, కుడైయా= గొడుగుగా, ఎడుత్తాయ్= ఎత్తినస్వామీ, కుణమ్= మీకృపాగుణము, పో*ఱ్ఱి*= మంగళంబై యుండుగాక, వెన్ఱు= జయించి, పగై= శత్రువులను, కెడుక్కుమ్= నశింపఁజేసిన, నిన్= దేవరవారి, కైయిల్= శ్రీహస్తమందున్న, వేల్= బల్లెము, పో*ఱ్ఱి*= కొనియాడి, పఱై= వాద్యవిశేషమును, కొళ్వాన్= లభించుకొనుటకు, ఇన్ఱు= నేఁడు, యామ్= మేము, వన్దోమ్= వచ్చినాము గాన, ఇరఙ్గు= కృపజేయుము.

తా. దీనికి ముందు పాశురంబున శ్రీకృష్ణస్వామిని సింహాసనమందు వేంచేసి మేమువచ్చిన కార్యమును విచారించి కృపచేయవలయునని

ప్రార్థించిన వారును నాప్రకారమే వేంచేయుచుండునెడ వారిదివ్యమైన తిరువడులగళును గూర్చియు, దివ్యచరిత్రములను గూర్చియు, కల్యాణగుణములను గూర్చియు, శ్రీహస్తమందున్న దివ్యాయుధములను గూర్చియు, ఆండాళమ్మగారు దక్కిన గోపి(మారు)లతోడంగూడా మంగళాశాసనము చేయఁగా వారును మీకువలసినదేమనిన: వాద్యవిశేషమను పురుషార్థము లభించుట కొఱకు నేఁడు మీసన్ని ధికి వచ్చినాము గావున వానిని గృపఁజేయ ప్రార్థించుచున్నారు.

అవ. 25వ పాట్టు, మీకు కావలయున దేమనిన: మా కే దేని ప్రతిబన్ధకములున్న పోగొట్టి దుఃఖనివృత్తి చేయించి అంగీకరింపవలయు నను చున్నారు.

ఒరుత్తి మగనాయ్ ప్పిఱన్దో రిరవిల్
ఒరుత్తి మగనా యొళిత్తు వళర,
త్తరిక్కిలా నాగిత్తాన్ తీఙ్గునినైన్ద
కరుత్తైప్పిழைప్పిత్తు క్కఞ్జన్వయిఱ్ఱిల్,
నెరుప్పెన్న నిన్ఱ నెడుమాలే యున్నై
అరుత్తిత్తు వన్దోమ్ పఱైతరుదియాగిల్,
తిరుత్తక్క శ్సెల్వముమ్ శేవగముమ్ యామ్పాడి
వరుత్తముమ్తీర్న్దు మగిழ్న్దేలో రెమ్బావాయ్. **25**

టీ. ఒరుత్తి= అద్వితీయమయిన దేవకీపిరాట్టియొక్క, మగనాయ్= పుత్రుడవై, పిఱన్దు= అవతరించి, ఓరిరవిల్= ఒకరాత్రియందే, ఒరుత్తి= యశోదపిరాట్టియొక్క, మగనాయ్= పుత్రుడవై, ఒళిత్తు= దాఁగి, వళర= వృద్ధిబొందుచుండఁగా, తరిక్కిలానాగి= ఓర్వలేనివాఁడై, తాన్= తాను, తీఙ్గు= దోషమును, నినైన్ద= తలంచిన, కరుత్తై= అభిప్రాయమును, పిழைప్పిత్తు= నశింపఁజేసి, కఞ్జవయిఱ్ఱిల్= కంసుని గర్భమందు, నెరుప్పెన్న= అగ్నివలెను, నిన్ఱ= నిలిచియున్న, నెడుమాలే= వ్యామోహస్వరూపుఁడా, తిరుత్తక్క శ్సెల్వముమ్= పిరాట్టియు నాశపడతగిన నీసంపదయును, శేవగముమ్= వీరత్వమును, యామ్= మేము, పాడి=కీర్తించి, వరుత్తముమ్= మాదుఃఖమంతయు, తీర్న్దు= నివర్తియై మగిழ்న్దు= సంతోషించునట్లు, ఉన్నై= దేవరవారిని, అరుత్తిత్తు= పురుషార్థమును, తరుదియాగ= ఇచ్చువాఁ డగుదువుగాక.

తా. ఒక రాత్రియందే అద్వితీయమైన దేవకీపిరాట్టికిఁ బుత్రుఁడవై యవతరించి యశోదపిరాట్టికిఁ బుత్రుఁడవై దాఁగి వృద్ధిఁబొందుచుండఁ గా ఓర్వలేనివాఁడై దేవరవారి విషయమందు దోషమును దలంచియున్న కంసుని యభిప్రాయమును వ్యర్థముచేసియు వాని గర్భమందు నగ్నివలె వ్యాపించిన స్వామీ పిరాట్టియు నాశపడతగిన సంపదయును వీరత్వమును, బాగుగా కీర్తించి మా దుఃఖమంతయు తీఱి దేవరవారిని యాచింప వచ్చినాముగావున మాకువలసిన పురుషార్థమును గృపజేయుమా సంతోషించునట్లు అని శ్రీకృష్ణుని సన్నిధియందు విన్నపము చేయుచున్నారు.

అవ. 26వ పాట్టు, మీ యపేక్షిత మేమనిన: కృష్ణుని యొక్క చేరికకు ఆధారభూతులైన, గోపకులయందలి ఉపకారస్మృతిచే నోమునకు వలసిన యంగములను ప్రార్థించుకొనుచున్నారు.

మాలే ! మణివణ్ణా! మార్గழிనీరాడువాన్
మేలైయార్ శెయ్వనగళ్ వేణ్డువన కేట్టియేల్,
ఞాలత్తై యెల్లామ్ నడుఙ్గ మురల్వన
పాలన్న వణ్ణత్తున్ పాఞ్జశన్నియమే

పోల్వనశఙ్గఙ్గళ్, పోయ్‌ప్పాడుడై యనవే
శాలప్పెరుమ్‌పఱైయే, పల్లాణ్డిశైప్పారే,
కోలవిళక్కే, కొడియే, వితానమే,
ఆలినిలైయాయ్! అరుళేలో రెమ్బావాయ్. **26**

టీ. మాలే= ఆశ్రితవిషయమందు వ్యామోహముగలవాడా, మణివణ్ణా= ఇంద్రనీలమువంటి తిరుమేనివర్ణముగలస్వామీ, మార్గళినీరాడువాన్= మార్గళి నీరాట్టము చేయుటకొఱకు వచ్చినాము, మేలైయార్= పూర్వులయొక్క, శెయ్‌వనగళ్= అనుష్ఠానములు, వేణ్డువన= కావలసినవానిని, కేట్టియేల్= వింటివేని, ఞాలత్తైయెల్లామ్= లోకమంతయు, నడుఙ్గ= అదిరేటట్టు, మురల్వన= ఘోషించినట్లు, పాలన్న= పాలవలెనే ధావళ్యమయి యొప్పుచున్న, వణ్ణత్తు= వర్ణముగల, ఉన్= దేవరవారియొక్క, పాఞ్చశన్నియమే పోల్వన= పాంచజన్యమునకు సదృశమైన, పోయ్‌ప్పాడుడై యనవే= విశేషసన్నివేశముగల, శఙ్గఙ్గళ్= శంఖములనున్ను, శాల= మిక్కిలిధ్వనిగలిగిన, పెరుమ్= గొప్పవైన, పఱైయే= వాద్యవిశేషమున్ను, పల్లాణ్డు= తిరుప్పల్లాణ్డు, ఇశైప్పారే= గానము చేయువారినిన్ని, కోలవిళక్కే= మంగళకరమయిన దీపమునున్ను, కొడియే= ధ్వజమునున్ను, వితానమే= మేల్కట్టునున్ను, ఆలినిలైయాయ్= మఱ్ఱియాకుమీద పవ్వళించినస్వామీ, అరుళ్= కృప చేయుము.

తా. మఱియు శ్రీకృష్ణుడు గోపిమార్లనుజూచి మీరిక్కడకు వచ్చినకార్యం బెద్దియనిన, మేము మార్గళి నీరాట్టము చేయుట కొఱకును, నోమునోచుటకొఱకును వచ్చితి మనిన ఇందుకు బ్రమాణమేమయిన గలదా యని శ్రీకృష్ణుండడుగఁగా, ఇంద్రనీలము వలెనే యొప్పుచున్న తిరుమేనికాంతిగల ఆశ్రితవ్యామోహశీలుఁడా ! పెద్దలైనవా రనుష్ఠించిన

ప్రకారములను వింటివేని జెప్పుచున్నాము వినుండని యొడంబఱచి లోకమంతయు అదిరేటట్టు ధ్వనిచేయుచు ధవళవర్ణము గలిగి దేవరవారి శ్రీహస్తమందున్న పాంచజన్యము వలెనే విశేషసన్నివేశముగల కొన్ని శంఖములనున్ను, మిక్కిలిశబ్దము గల గొప్పవాద్యవిశేషమునున్ను, తిరుప్పల్లాణ్డు గానము చేయువారలనున్ను, మంగళకరమైన దీపములనున్ను, ధ్వజములనున్ను, మేల్‌కట్టున్ను, ఓ వటపత్ర శాయీ! వీటినన్నిటిని మాకుఁ గొఱత లేక కృపచేయవలయునని ప్రార్థించుచున్నాము.

అవ. 27వ పాట్టు, నోమునోచినయెడ కృష్ణునివల్ల పొందునట్టి పురుషార్థమును చెప్పుచున్నారు.

కూడారైవెల్లుమ్ శీర్‌గోవిన్దా! ఉన్దన్నై
ప్పాడిప్పఱైకొణ్డు యామ్‌పెఱుశమ్మానమ్
నాడుపుగళుమ్ పరిశినాల్ నన్ఱాగ
చ్చూడగమే, తోళ్‌వళైయే, తోడే, శెవిప్పూవే,
పాడగమేయెన్ఱనైయపల్ కలనుమ్‌యామణివోమ్
ఆడైయుడుప్పోమ్ అదన్‌పిన్నే పాల్‌శోఱు
మూడనెయ్‌పెయ్‌దు ముళఙ్గైవళివార
క్కూడియిరున్దు కుళిర్‌న్దేలోరెమ్బావాయ్. **27**

టీ. కూడారై= శత్రువులను, వెల్లుమ్= జయించునట్టి, శీర్= కల్యాణగుణములుగల, కోవిన్దా= గోవిందుడా, ఉన్దన్నై= దేవరవారిని, పాడి= స్తోత్రముఁజేసి, పఱై= ప్రాప్యమును, కొణ్డు= కొని, యామ్= మేము, పెఱుమ్= లభించెదు, సమ్మానమ్= సన్మానము, నాడు= దేశమంతయు, పుగళుమ్= స్తోత్రము చేయునట్టి, పరిశినాల్= బహుమానముచే, నన్ఱాగ= లెస్సఁగా,

శూడగమే= హస్తాభరణములును, తోళ్వళైయే= భుజాభరణములును, తోడే= కర్ణాభరణములును, శెవిప్పూవే= కర్ణపత్రములును, పాదగమే= పాదాభరణములును, ఎన్ఱ= అనెడు, అనైయ= అటువంటి, పల్కలనుమ్= అనేక ఆభరణములును, యామ్= మేము, అణివోమ్= అలంకరించుకొందుము, ఆడై= వస్త్రములు, ఉడుప్పోమ్= ధరించుకొందుము. అదన్పిన్నే= అటు తరువాతను, పాల్శోఱు= పాలతోఁజేరినపరమాన్నము, మూడ= మునిగేటట్టుగా, నెయ్పెయ్దు= నెయ్యిని చేర్చి ముఴఙ్కై= ముంజెయ్యియొక్క, వఴి= మార్గమందు, వార= జారునట్లు, కూడియిరున్దు= దేవరవార్లతోఁ గూడియుండి భుజించి, కుళిర్న్దు= ఉల్లము చల్లనౌదుము.

తా. శత్రువులను జయించుటనట్టి కల్యాణగుణములు గల గోవిందుఁడా! దేవరవారిని స్తుతియించి ప్రాప్యమును గొనిలభించెడు సన్మాన మట్లుండఁగా బహుమానముచే దేశమంతయు, గీర్తించునట్లు హస్తములకు ధరింప యోగ్యంబయిన యాభరణములును, భుజాభరణములును, కర్ణాభరణములును, కర్ణపత్రములును, పాదాభరణములును, ఇవి మొదలుగాగల సమస్త తిరువాభరణములును, దేవరవారు ప్రసాదించినట్టైతే అలంకరించుకొనుచున్నాము, వస్త్రములను ధరించుకొనుచున్నాము, అటు తరువాత పాలతోఁజేరిన అన్నము మునిగేటట్టుగా నెయ్యిని జేర్చి ముంజేతిగుండా జారునట్లు దేవరవార్లతో గూడి యుండి మాయొక్క తాపము చల్లనౌనట్లుగా ననుభవింపవలయునని యపేక్షించుచున్నాము.

అవ. 28వ పాట్టు. మొదటి పాట్టునందు "నారాయణనే నమక్కే పఱైతరువాన్ అని" సంగ్రహముగ జెప్పిన ప్రాప్య ప్రాపకములను ఈ రెండు పాశురములచే వివరింపబడుచున్నది. అందులో ఈపాట్టునందు లోకసమ్మతికై, నోము నెపముంచుకొని ప్రవేశించితిమి. మా యొక్క

మనోభిప్రాయము మీ పాదారవిందసేవ, దీనిని మీరే కృపచేయవలయు ననుచున్నారు.

కఱవైగళ్పిన్ శెన్ఱు కానమ్ శేర్న్దుణ్బోమ్
అఱివొన్ఱుమిల్లాద వాయ్క్కులత్తున్తన్నై
ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్నాముడైయోమ్
కుఱై వొన్ఱుమిల్లాద కోవిన్దా ! వున్తన్నో
డుఱవేల్ నమక్కిఙ్గొఴిక్కవొఴియాదు
అఱియాద పిళ్ళైగళోమ్ అన్బినాలున్తన్నై
చ్చిఱుపేరఴైత్తనవుమ్శీఱియరుళాదే
ఇఱైవా ! నీతారాయ్ పఱై యేలోరెమ్బావాయ్. 28

టీ. కఱవైకళ్= పశువులయొక్క, పిన్శెన్ఱు= వెనుకఁబోయి, కానమ్శేర్న్దు= అడవియందుఁ బ్రవేశించి, ఉణ్బోమ్= భుజించెడు వారము, అఱివు= జ్ఞానము, ఒన్ఱుమ్= ఒకటియు, ఇల్లాద= లేనటువంటి, ఆయ్క్కులత్తు= గొల్లకులమందు, ఉన్తన్నై= దేవరవారిని, పిఱవి= జన్మముగా, పెఱున్దనై లభించుటకు తగిన, పుణ్ణియమ్= పుణ్యము, నామ్– మేము, ఉడైయోమ్= గలవారమైతిమి, కుఱైవు–తక్కువ, ఒన్ఱుమ్= ఒకటియు, ఇల్లాద= లేనట్టి, కోవిన్దా= గోవిందుఁడా, ఉన్తన్నోడు= దేవరవారితో, ఉఱవు= సంబంధము, నమక్కు= మాకు, ఇఙ్గు= ఇక్కడ, ఒఴియాదు= కూడదు, అఱియాద= తెలివిలేని, పిళ్ళైగళోమ్= బాలికలము, అన్బినాల్= ప్రేమచేతను, ఉన్దన్నై= దేవరవార్లను, శిఱుపేర్= చిన్న పేరుచే, అఴైత్తనవుమ్= పిలిచినామని, శీఱియరుళాదే= కోపముచేయకుమా, ఇఱైవా= స్వామీ, నీ=నీవే, పఱై= వాద్యవిశేషమును, తారాయ్= కృపచేయవలెను.

తా. తక్కువ యొకటియులేని గోవిందుడా ! దేవరవారి కిష్టమని నారాయణాయను పూర్వనామము ప్రేమచేఁ బిలిచినాము గావున మా మీదికోపము మానవలయుననియు, పశువులవెంబడులంబోయి యడవిలోఁ బ్రవేశించి యన్నము భుజించేవారమనియు, నంతయే కాక జ్ఞానమొకటియులేని గొల్లకులమందుఁబుట్టిన తెలివిలేని బాలికలమనియు, అయినను నిట్టికులమందే దేవరవారి అవతారము లభించుకొనుటవలన పుణ్యముగలవారమైతిమనియు, మీకును మాకును గలిగియున్న స్వాభావిక సంబంధము మెడబాయదనియు జెప్పి, మాకుఁ గావలసిన వాద్యవిశేషమును స్వామియైన దేవరవారే కృపఁజేయవలయునని యాండాళమ్మగారు గోష్ఠితోడంగూడా ప్రార్థించుచున్నారు.

అవ. 29వ పాట్టు. క్రిందిపాట్టునందు ఉపాయస్వరూపమును జెప్పిరి. ఈ పాట్టునందు ప్రబంధారతాత్పర్య మేమనిన:- భాగవత్కైంకర్యమే తమకు ఉద్దేశ్యమైనదని నిగమించుచు వాటియందలి త్వరయును తెలియజేయుచున్నారు. తిరువాయ్‌మొழியందు మొదట (కైంకర్య) ప్రాప్యమును నిష్కర్షించి కడపట చరమార్థము ననుభవించి ముగించినది. ఈ గ్రంథమందు మొదట చరమదశార్థముననుభవించి అది స్థిరముగా నుండుటకును వృద్ధి యగుటకునుపై ప్రాప్యము(కైంకర్యము) చెప్పి ముగించుచున్నారు.

శిఱ్ఱమ్‌శిఱుకాలే వన్దున్నై చ్చేవిత్తున్
పొఱ్ఱామరైయడియే పోఱ్ఱుమ్‌పొరుళ్ కేళాయ్
పెఱ్ఱమ్‌మేయ్‌త్తుణ్ణుఙ్గులత్తిల్ పిఱన్దనీ
కుఱ్ఱేవలెఙ్గళై క్కొళ్ళామల్ పోగాతు
ఇఱ్ఱైప్పఱైకొళ్వానన్ఱుగాణ్ కోవిన్దా!
ఎఱ్ఱైక్కుమేழ்ழ் పిఱవిక్కుమున్దన్నోడు

ఉఱ్ఱోమేయావోమ్ ఉనక్కేనామాట్చెయ్‌వోమ్
మఱ్ఱైనఙ్గామఙ్గళ్ మాఱ్ఱేలోరెమ్బావాయ్. 29

టీ. శిఱ్ఱమ్‌శిఱుకాలే= మిక్కిలి ప్రాతఃకాలమందు, వన్దు= వచ్చి, ఉన్నై= దేవరవారిని, శేవిత్తు= సేవించి, ఉన్= దేవరవారి యొక్క, పొఱ్ఱామరైయడియే= సుందరమయిన తిరువడులగళును, పోఱ్ఱుమ్= మంగళాశాసనము చేసెడు, పొరుళ్= అభిప్రాయమును, కేళాయ్= వినవలెను, పెఱ్ఱమ్= పశువులను, మేయ్‌త్తు= మేపి, ఉణ్ణుమ్= భుజించెడు, కులత్తిల్= గొల్లకులమందు, పిఱన్ద= తిరువవతరించిన, నీ=నీవు, కుఱ్ఱేవల్= అంతరంగ దాస్యమును, ఎఙ్గళై= మావద్ద, కొళ్ళామల్= అంగీకరింపక, పోగాదు= పోఁగూడదు, ఇఱ్ఱై= యీ, పఱై= వాద్యవిశేషమును, కొళ్వాన్=లభించుటకొలకు, అన్ఱుగాణ్= కాదుసుమా, కోవిన్దా= గోవిన్దుఁడా, ఎఱ్ఱైక్కుమ్= సర్వకాలమందును, ఏழ்ழ்పిఱవిక్కుమ్= ఏడేడు జన్మములందును, ఉన్దన్నోడు= నీతోడ, ఉఱ్ఱోమే= సంబంధము గలవారముగానే, యావోమ్= అగుదుముగాక, ఉనక్కే= దేవరవారికే, నామ్= మేము, ఆళ్= దాస్యము, శెయ్‌వోమ్= చేయఁగలవారముగాక మఱ్ఱై= ఇతరములైన, నమ్=మాయొక్క, కామఙ్గళ్= కోరికలను, మాఱ్ఱు= పోఁగొట్టుదువు గాక.

తా. ముందు పాశురములయందు ఆండాళమ్మగా రపేక్షించుచు వచ్చిన వాద్యవిశేషమును, శ్రీకృష్ణుం డొసఁగఁగా నో గోవిందుఁడా! వినుమని యొడంబఱచి, మిక్కిలి ప్రాతఃకాలమందు దేవరవారి సన్నిధికివచ్చి మిమ్ముల సేవించి మఙ్గళాశాసనము చేసిన మా యభిప్రాయంబు యీ వాద్యవిశేషము లభించుట కొలకు గాదుసుమా యనియు, పశువులనే దారకముగా

మేపి జీవనము చేయుచున్న గొల్లకులమందు తిరువవతరించిన దేవరవారి యంతరంగదాస్యమును నొసఁగి మమ్ముల నంగీకరింపవలయు ననియు సర్వకాలము లందును ఎన్నిజన్మము లెత్తినను దేవరవారి సంబంధము గలవారమై మీ యొక్క దాస్యవృత్తియందే మెలగుచుండునట్లు సంకల్పింపవలయుననియు దాని కన్యములైన మా యొక్క కోరికలను బోగొట్టవలయుననుటయే మా యొక్కయభిప్రాయంబని విన్నపము చేయుచున్నారు.

అవ. 30వ పాట్టు. ఈ కడపటి పాట్టులో ఫలశ్రుతిని చెప్పుచున్నారు. దూడ నెడబాసిన పశువు చర్మపుదూడయందును ప్రేమించినట్లు, భాగవతులున్నిదియలో ఈ ప్రబంధమును అనుసంధించినవారికి చక్కని ఫలప్రాప్తి గలిగి సర్వదా సుఖించుదురని శ్రీపరాశరభట్టరు ఆనతిచ్చిరి.

వఙ్గక్కడల్కడైన్ద మాదవనై క్కేశవనై
త్తిఙ్గట్టిరుముగత్తు చ్చేయిழైయార్ శెన్ఱిఱైఞ్జి
అఙ్గప్పఱైకొణ్డ వాற்றై, యణిపుదువై
ప్పైఙ్గమాలత్తణ్దెరియల్భట్టర్పిరాన్ కోదైశొన్న
శఙ్గత్తమిழ் మాలై ముప్పదుమ్ తప్పామే
ఇఙ్గి ప్పరిశురైప్పా రీరిరణ్డు మాల్ వరైత్తోళ్
శెఙ్గట్టిరుముకత్తు చ్చెల్వ త్తిరుమాలాల్
ఎఙ్గు న్దిరువరుళ్ పెற்றిన్బుఱువ రెమ్బావాయ్. 30

టీ. వఙ్గక్కడల్= ఓడలుగల సముద్రమును, కడైన్ద= చిలికిన, మాదవనై= శ్రియఃపతిని, కేశవనై= కేశియనురాక్షసుని ధ్వంసముచేసిన సర్వేశ్వరుని, తిఙ్గళ్= చంద్రునివంటి, తిరుముగత్తు= తిరుముఖమండలము గల, శేయిழైయార్= మంచియాభరణములు గల గోపబాలికలు, శెన్ఱు= పోయి, ఇఱైఞ్జి= స్తోత్రముచేసి, అఙ్గు= తిరువాయ్ప్పాడియందు, ఇప్పరిశు= యీప్రకారముగా, పఱై= వాద్యవిశేషమును, కొణ్డ= అంగీకరించిన, వాற்றై= వృత్తాంతమును, అణిపుదువై= భూమికినలంకారమయిన శ్రీవిల్లిపుత్తూరియందు, పైఙ్గమాలత్తు= సుందరమయిన కమలములయొక్క, తణ్= శీతలమయిన, తెరియల్= మాలికగల, పట్టర్పిరాన్= పెరియాழ்వారి యొక్క, కోదై= పుత్రియైన చూడికొడుత్తనాచ్చియారు, శొన్న= ఆనతిచ్చిన, శఙ్గమ్= సంఘముగానున్న, తమిழ்= ద్రవిడరూపమైన, మాలై= శ్రీసూక్తిమాలికను, ముప్పదుమ్= ముప్పదిపాటలను, తప్పామే= తప్పకుండా, ఇఙ్గు= యీలోకమందు, ఉరైప్పార్= అనుసంధించువారు, ఈరిరణ్డు= నాలుగైన, మాల్వరై= గొప్పపర్వతములవలెనే యొప్పుచున్న, తోళ్= భుజములను, శెమ్= ఎఱ్ఱగానుండు, కణ్= నేత్రములుగల, తిరుముగత్తు= తిరుముఖమండలముగల, శెల్వ= సంపత్పరిపూర్ణుఁడైన, తిరుమాలాల్= శ్రియఃపతిచే, ఎఙ్గుమ్= ఇహపరలోకములయందు, తిరువరుళ్= పరిపూర్ణకృపను, పెற்று= లభించి, ఇన్బమ్= బ్రహ్మానందమును, ఉఱువర్= పొందుదురు.

తా. తిరువాయ్ప్పాడియందు చంద్రబింబసదృశాననలై యొప్పుచున్న గోపబాలికలు, కేశవుఁడైన శ్రీకృష్ణుని సన్నిధికిఁ బోయి తాము చెందిన పురుషార్థప్రకారమును గురించి పెరియాళ్వారిపుత్రికయగు నాండాళమ్మగారు ద్రవిడరూపముగా నానతిచ్చిన తిరుప్పావైయను శ్రీసూక్తిమాలిక యగు ముప్పదిపాశురములను దప్పకుండ యీ లోకమం దనుసంధించువారెవరు గలరో వారు శ్రియఃపతియొక్క పరిపూర్ణకృపకుఁ బాత్రులై ఇహపరలోకముల యందును నానందమును జెందుదురు గాక.

మార్గழி, వైయత్తు, ఓఙ్గి, ఆழி, మాయన్, పుళ్ళుమ్, కీశు, కీழ்వానమ్, తూమణి, నోற்று, కற்று, కనైత్తు, పుళ్, ఉఙ్గళ్, ఎల్లే, నాయకన్, అమ్బరమ్,

ఉన్దు, కుత్తు, ముప్పతు, ఏ*ఱ్ఱ*, అజ్గణ్, మారి, అన్టి, ఒరుత్తి, మాలే, కూడారై, కూవై, శి*ఱ్ఱ*మ్, వజ్గమ్, తై.

ఆణ్డాళ్ తిరువడిగళే శరణమ్.

కోదై పిఱన్దవూర్ కోవిన్దన్ వా*ఴు*మూర్
శోదిమణిమాడమ్ తోన్టుమూర్, - నీతియాల్
నల్లపత్తర్ వా*ఴు*మూర్, నాన్మఱైకళోదుమూర్,
విల్లిపు*ఱ్ఱూ*ర్ వేదక్కోనూర్,
పొదకజ్గళ్ తీర్కుమ్ పరమనడికాట్టుమ్,
వేదమనైత్తుక్కుమ్ విత్తాకుమ్- కోదైతమి*ఴ్* రు.
ఐయైన్దుమైన్దుమ్ అఱియాదమానిడరై,
వైయమ్శుమప్పదుమ్వమ్బు.

తిరువాడిప్పూరత్తి చ్చెకత్తుదిత్తాళ్ వా*ఴి*యే,
తిరుప్పావై ముప్పదుమ్ శెప్పినాళ్ వా*ఴి*యే,
పెరియా*ఴ్*వార్ పెక*ఱ్ఱె*డుత్త పెణ్పిళ్ళై వా*ఴి*యే,
పెరుమ్బూదూర్ మామునిక్కు పిన్నానాళ్ వా*ఴి*యే,
ఒరునూ*ఱ్ఱు* నాఱ్పత్తుమూన్టురైత్తాళ్ వా*ఴి*యే,
ఉయరరజ్గర్కే కణ్ణియుకన్దళిత్తాళ్ వా*ఴి*యే,
మరువారు న్దిరువల్లివళనాడు వా*ఴి*యే,
వణ్పుదువైనగర్ కోదై మలర్ప్పదజ్గళ్ వా*ఴి*యే,

ఆండాళ్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.